PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
RNI NO: TEL/TEL/2009/28544

WANTED
రిపోర్టర్స్ కావలెను
తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్‌డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.
Cell : 9493019044, 9618509859

సంపుటి : 15 | Vol : 15 | Editor : KONDAPARTHI KIRAN | కరీంనగర్, శుక్రవారం 25 జూలై 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | Pages : 08
సంచిక : 78 | Issue : 78 | CELL:9493019044 | Karimnagar, Friday 25 July 2025 | | వెల రూ : 4-00 | Price : 4-00

# లబోదిబో..

## 20 వేల ఇళ్లు రద్దు..!?

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భారీ షాక్..
- నియమాలు పాటించలేదని రద్దు చేస్తున్న అధికారులు
- నిర్మాణం ప్రారంభించాక ఇలా చేయడమేంటి?
- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న లబ్ధిదారులు




2వ పేజీలో..



# ఓరుగల్లుకు కానుక



- 20 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ స్కూల్
- ముందుకు పడిన అడుగులు
- ఆగస్టు 15న ప్రారంభం
- వరంగల్ అభివృద్ధిపై సర్కార్ స్పెషల్ ఫోకస్

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వరంగల్‌ని తెలంగాణకు రెండో రాజధానిగా మార్చాలని భావిస్తోన్న రేవంత్ సర్కార్.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. దీనిలో భాగంగా వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వంటి పథకాల కోసం రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు ప్రత్యేక బహుమానం ఇచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోంది. పంద్రాగస్టు సందర్భంగా ఓరుగల్లుకి ప్రభుత్వం ప్రత్యేక గిఫ్ట్ ఇవ్వనుంది. అది ఏంటంటే.. ఈ ఏడాది ఆగస్టు 15న వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించనున్నారు. ఈమేరకు తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్.. వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి ఆమోదం తెలిపారు. ఓరుగల్లులో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి తాత్కాలిక బిల్డింగ్‌ను కేటాయించడమే కాక.. అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేశ్‌రంజన్‌కు విన్నవించారు. వారి ప్రతిపాదనకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు ఇటీవల హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలోని ఆఫీస్‌లో కలిశారు.

(మిగతా 2లో...)



# వ్వ..!

## రేవంత్ పాలనపై జనం పెదవివిరుపు

2వ పేజీలో..

- వ్యతిరేకత షురూ అవుతుందా?
- కానరాని జనాకర్షక పాలన
- తారుమారవుతున్న అంచనాలు...
- రేవంత్ ఒంటరి పోరు...
- కొందరు నేతలు, మంత్రుల సహకారం అంతంతే
- మంచి పనులకు, పథకాలకు సైతం అందని మైలేజ్
- ప్రతిపక్షాల అసత్య ప్రచారమే కొంప ముంచే ఛాన్స్
- బిజెపి, బీఆర్ఎస్‌ఎస్‌ను బలంగా ఢీకొట్టలేని దుస్థితి
- ఇప్పటికైనా అలర్ట్ కాకుంటే కష్టకాలమే...
- ప్రజావ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన తరుణమిదే..


# తడిసి ముద్దమవుతున్న తెలంగాణ

- రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు
- గోదావరికి పోటెత్తిన వరద
- భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం



పీపుల్స్‌డైరీ–నెట్‌వర్క్ : తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 21 అడుగులకు చేరగా.. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం మునిగిపోయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అనేక జిల్లాల్లో వాగులు పొంగి, రోడ్లు తెగిపోయి, పొలాలు నీటమునిగాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరుగుదలతో పాటు, రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయన్న

(మిగతా 2లో...)



# సింగరేణిలో 'జలగ'

## దీర్ఘకాలంగా పాతుకుపోయేందుకు ఆర్ఐ-1 యత్నం

- తను వెళ్లడు... ఇంకొకరిని రానివ్వడు...
- బదిలీ అయినా పైరవీతో ఇక్కడే ఉండేందుకు ఉత్సుకత
- ఇక్కడ ఉన్నప్పుడు బాగానే వెనుకేశాడని ఆరోపణలు...?
- సింగరేణి తాసిల్దార్ కార్యాలయంపై ఆయనకు ఎందుకంత ప్రేమ..?
- అధికారుల అండతో మరింత రెచ్చిపోతున్న ఆ ఆర్ఐ..
- కార్యాలయ ఉద్యోగులను తన గుప్పిట్లో పెట్టుకుంటున్న ఆ ఘనుడు..!
- అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమార్కుని వెనుకేసుకొస్తే ఎలా..?
- ఈ అక్రమార్కుడి ఆగడాలకు అంతం ఎన్నడో...!

2లో



పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శుక్రవారం, 25 జూలై 2025
సంపుటి : 15, సంచిక : 78





పీపుల్స్‌డైరీ-నెట్‌వర్క్ ఇన్‌చార్జి

# ఫ్చ్..!

■ రేవంత్‌రెడ్డి పాలనపై జనం పెదవివిరుపు...! ■ వ్యతిరేకత షురూ అవుతుందా?
■ కానరాని జనాకర్షక పాలన ■ తారుమారవుతున్న అంచనాలు...
■ రేవంత్ ఒంటరి పోరు... ■ కొందరు నేతలు, మంత్రుల సహకారం అంతంతే
■ మంచి పనులకు, పథకాలకు సైతం అందని మైలేజ్
■ ప్రతిపక్షాల అసత్య ప్రచారమే కొంప ముంచే ఛాన్స్
■ బీఆర్ఎస్, బీఆర్ఎస్‌ను బలంగా ఢీకొట్టలేని దుస్థితి
■ ఇప్పటికైనా అలర్ట్ కాకుంటే కష్టకాలమే...
■ ప్రజావ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన తరుణమిదే..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై జనం అప్పుడే పెదవివిరవడం కాంగ్రెస్ వర్గాలను ఆందోళన కలిగించే అంశమే. శక్తికి మించి భారీ హామీలు ఇవ్వడం... ఇప్పుడు వాటిని అరకొరగా అమలు చేయడం ప్రధాన వైఫల్యంగా కన్పిస్తోంది. దీనికి తోడు పాలనలో కూడా అనుకున్నంత ఊపు కన్పించడం లేదు. ముఖ్యంగా జనాకర్షక పాలనలో విఫలమవుతున్నట్టు స్పష్టమవుతోంది. కొన్ని అద్భుత పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అనుకున్నంత మైలేజీ రావడం లేదు. ముఖ్యంతా సొంత పార్టీ లీడర్లు, మంత్రుల నుంచి పూర్తిస్థాయి మద్దతు లభించడం లేదనే చర్చ జరుగుతోంది. తన మార్క్ పాలన కోసం తపిస్తున్నప్పటికీ ప్రభుత్వ పరంగా చేపట్టే ప్రతి నిర్ణయాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేస్తూ విరుచుకుపడుతున్నాయి. అయితే ప్రతిపక్షాల ఎత్తులను చిత్తుచేయడంలో, వారిని ఢీకొట్టడంలో కాంగ్రెస్ వర్గాలు తీవ్ర వైఫల్యాన్ని చవిచూస్తున్నాయి. పగ్గాలు చేపట్టి 20 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా ప్రతిసారి తమ వైఫల్యాలకు బీఆర్ఎస్ అప్పులే కారణమని, వాళ్లు చేయబట్టే మా దగ్గర నిధులు లేక ఏం చేయలేకపోతున్నామని చెప్పుకోవడం కూడా ప్రజలను అసహనానికి గురిచేస్తుంది. గత పాలకులపై నిత్యం నిందలు వేయకుండా ప్రస్తుతం ఏంచేయాలో మేథోమథనం చేస్తూ తనదైన మార్గంలో అపారంగా నిధులు సృష్టించుకుని పాలనను గాడిలో పెట్టాల్సిన అవసరం రేవంత్‌రెడ్డిపై ఉందని విద్యావంతులు పేర్కొంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన పాలనలో దూసుకు పోవాలని ప్రయత్నిస్తున్నప్పటికీ తన ఆలోచనలకు తగినట్లుగా పరిగెత్తడంలో అధికార యంత్రాంగం గానీ, మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ పూర్తిస్థాయిలో సహకరించడం లేదని మరికొందరి వాదన. రేవంత్‌రెడ్డి ఒక్కడే ఒంటరి పోరు చేస్తున్నట్లుగా అవగతమవుతోంది. సీఎం తన మార్క్ చూపించేందుకు ఎంచుకున్న వారు మాత్రం తమ సీటు తమకు ఉంటే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రమే కాదు.. రేవంత్ సొంతగా కీలక బాధ్యతలు అప్పగించిన వారి తీరు పైన సొంత పార్టీ నుంచే అసంతృప్తి వ్యక్తం అవుతోంది. వీరి అసమర్థతే ప్రతిపక్షాలకు బలంగా మారుతోంది. రేవంత్ ఎన్నికల్లో గెలవగానే తన అంచనాల మేరకు పని చేస్తారనే నమ్మకంతో ఒక వ్యవస్థను నిర్మించుకున్నారు. అందులో ఐఏఎస్.. ప్రభుత్వ అధికారుల పని తీరు పక్కన పెడితే.. ఇతర బాధ్యతలు స్వీకరించిన వారు మాత్రం ఏ మాత్రం అంచనాలకు తగినట్లుగా పని చేయటం లేదనే అభిప్రాయం పార్టీలో వినిపిస్తోంది. మంత్రుల్లో నలుగురైదుగురు మినహా మరెవరూ యాక్టివ్ గా ప్రభుత్వ సక్సెస్.. పార్టీ వాయిస్ వినిపించేందుకు ముందుకు రావటం లేదు. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే రేవంత్ పాలనలో దూకుడుగా వెళ్లకపోయినా.. ప్రతిపక్షాలను కౌంటర్ చేసే వారే కరువయ్యారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న వ్యతిరేక ప్రచారమే బలంగా ప్రజల్లోకి వెళ్తుందని పార్టీ నేతలు ఇప్పటికీ వాపోతున్నారు. ఒక విధంగా రేవంత్ టీం వైఫల్యాలే ఇప్పుడు బీఆర్ఎస్, బీజేపీకి అస్త్రాలుగా మారుతున్నాయి. సోషల్ మీడియాలో బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న ప్రచారానికి ధీటుగా కాంగ్రెస్ నుంచి స్పందన ఉండటం లేదు. పార్టీ నిర్వహించే సోషల్ మీడియా టీం మినహా... ప్రభుత్వంలో మీడియా వ్యవహారాలు చూస్తున్న వారు ప్రభుత్వం పైన వస్తున్న విమర్శలను తిప్పి కొట్టే బాధ్యత సమర్థవంతంగా నిర్వహించం లేదని సొంత ఎమ్మెల్యేల్లోనే చర్చ జరుగుతోంది. మంత్రులు శాఖల వారీగా ఏం చేస్తున్నారో కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలకే సమాచారం ఉండటం లేదు. ప్రభుత్వంలో జరుగుతున్న నిర్ణయాలు సొంత పార్టీ .. ప్రజల కంటే ముందుగా ప్రతిపక్ష పార్టీలకు తెలుస్తోందని చెబుతు న్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. వారు అంత సమర్థవంతంగా తమ వ్యవస్థలను కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతుంది. సీఎం రేవంత్ పాల్గొనే సభలు.. సమీక్షలకు సైతం అంతంత మాత్రపు ప్రచారమే వస్తోంది. కాంగ్రెస్‌లో బలమైన వాయిస్ ప్రస్తుతానికి రేవంత్‌కు మాత్రమే ఉంది. పాలనలో.. పార్టీలో రేవంత్ మాట్లాడేదే అంతంత మాత్రంగా ప్రజల్లోకి వెళ్తే.. మరి, మంత్రుల మాట ఏంటి. ఇదే ప్రశ్న వారి అంతర్గత చర్చల్లో వ్యక్తం అవుతోంది. రేవంత్ గత ప్రభుత్వం కంటే మంచి నిర్ణయాలు తీసుకుంటున్నా అవి ప్రజల్లోకి వెళ్లటం లేదు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారం మాత్రం వేగంగా వెళ్తోంది. లోపాలు ఎక్కడ జరుగుతున్నాయో క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం పాలనపైనే దృష్టి పెట్టకుండా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి రేవంత్ తనదైన వర్గంతో దృష్టి సారించి తప్పులు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రం నుంచి ఆదాయాన్ని పెంచి ప్రతి పథకానికి న్యాయం చేయాలి. వివిధ వర్గాల్లో ఉన్న అసంతృప్తిని పసిగట్టి ప్రజా వ్యతిరేకత రాకుండా ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే రానున్న ప్రతి ఎన్నికల్లో వరుస ఓటములు చవిచూసే అవకాశం ఉంది.



# లబోదిబో...

■ 20 వేల ఇళ్లు రద్దు..!?
■ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భారీ షాక్..
■ నియమాలు పాటించలేదని రద్దు చేస్తున్న అధికారులు
■ నిర్మాణం ప్రారంభించాక ఇలా చేయడమేంటి?
■ ఆగ్రహం వ్యక్తంచేస్తున్న లబ్ధిదారులు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. తొలి విడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ఇవన్నీ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఓ వార్త లబ్ధిదారులకు ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం ఇప్పటి వరకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో.. సుమారుగా 20 వేల ఇండ్లను రద్దు చేశారని తెలుస్తోంది. మరి ఎందుకు ఇంత భారీ సంఖ్యలో ఇళ్లను రద్దు చేశారంటే.. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రోజుకొక నిబంధనను అమలు చేస్తుందంటున్నారు లబ్ధిదారులు. ఇప్పటికే ఆగస్టు 1 నాటికి ఇంటి నిర్మాణం ప్రారంభించకపోతే.. అలాంటి లబ్ధిదారులు ఇళ్లను రద్దు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి తోడు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో మార్గదర్శకాలను పట్టించుకోకుండా లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ నియమాల ప్రకారం.. నిర్మాణ వైశాల్యం (బిల్టప్ ఏరియా) గరిష్ఠంగా 650 చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) ఉండాలని చెబుతుంది. అంతకన్నా తక్కువ వైశాల్యంలో ఇంటి నిర్మాణం చేపడితే.. అలాంటి వారికి నిధులు మంజూరు చేసేది లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నిర్మాణం ప్రారంభించాక రద్దు..

అయితే ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చినప్పుడు వీటిని పట్టించుకోని అధికారులు.. ఇప్పుడు నిర్మాణాలు మొదలు పెట్టాక.. నియమాలు పాటించడం లేదని చెప్పి నిర్మాణం మొదలు పెట్టిన ఇళ్లను రద్దు చేస్తున్నారు. ఇలా ఇప్పటి వరకు రాష్ట్రంలో సుమారు 20 వేల ఇండ్లను రద్దు చేశారని తెలుస్తోంది. ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని చాలా మంది ఉన్న ఇంటిని కూల్చి.. కొత్తింటి నిర్మాణం మొదలుపెట్టారు. పనులు మధ్యలో ఉండగా.. ఇప్పుడు అధికారులు.. వారి ఇల్లు నిబంధనలకు అనుగుణంగా లేదని చెప్పి.. రద్దు చేస్తుండటంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు లక్షల ఇండ్లను మంజూరు చేయగా.. సుమారు సగం మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టారు. వీరిలో కొందరికి మొదటి విడత నిధులను కూడా విడుదల చేశారు. ఇలా ఇప్పటివరకు అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో సుమారు రూ.120 కోట్ల వరకు జమ చేశారు. ఇలా ఉండగానే.. నిర్మాణాలు చేపట్టిన వాటిలో దాదాపు 20 వేలకు పైగా ఇండ్లు నిబంధనలకు అనుగుణంగా లేవంటూ రద్దు చేశారు. కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన పీఎంఏవై పథకంతో ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్‌ను అనుసంధానం చేసుకొని ఇండ్లను మంజూరు చేయాల్సి ఉంది. కానీ అధికారులు హడావుడిగా ఇంటి మంజూరు పత్రాలు జారీ చేశారు. తీరా నిర్మాణం మొదలు పెట్టాక.. నిబంధనలు పాటించడం లేదని రద్దు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపం వల్ల ఈ సమస్య తలెత్తింది అంటున్నారు. అలానే కేంద్ర నిబంధనలు పట్టించుకోకుండా ఇళ్లను రద్దు చేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ఓరుగల్లుకు కానుక

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కడియం, నాయిని రాజేందర్‌లు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జయేశ్‌రంజన్‌తో చర్చించారు. ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందుకోసం రేవంత్ సర్కార్.. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్‌హెచ్–163ని ఆనుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల విన్నపంపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ఆగస్టు 15న స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈక్రమంలోనే జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ఆమోదం తెలిపారు. దీంతో పాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కూడా పచ్చజెండా ఊపారు.

## ఎస్ఎస్‌సి మెమో పోయినది

హనుమకొండ జిల్లా, శాయంపేట మండలం, శాయంపేట గ్రామానికి చెందిన నాలికె ప్రణయ్ కుమార్ ఆర్టీసీ బస్సులో హనుమకొండ నుండి ఇంటికి వస్తుండగా 21 జూలై 2025 న సర్టిఫికెట్ ఫైలు బస్సులో మర్చిపోయాడు. ఆ ఫైల్ లో ఎస్ ఎస్ సి ఒరిజినల్ మెమో టీఎస్-హెచ్ హెచ్ 5 4 2 3 8 4 నెంబర్ గల మెమో పోయినది.దొరికిన వారు సెల్ నెంబర్ 7674843272 ను సంప్రదించి అందజేయగలరు.

ఇట్లు... నాలికె సమ్మయ్య

# పాకిస్థాన్ విమానాలపై నిషేధం పొడిగింపు

## కొనసాగుతున్న భారత్-పాక్ గగనతల వివాదం

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : భారత దేశం పాకిస్థాన్ విమానాలపై నిషేధాన్ని ఆగస్టు 24వ తేదీ వరకు పొడిగించింది. ప్రతిగా పాకిస్థాన్ కూడా భారతీయ విమానాలపై నిషేధం విధించింది. ఉద్రిక్త పరిస్థితుల నడుమ ఇరు దేశాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. మరోవైపు భారత వైమానిక దళం రాజస్థాన్‌లో భారీ విన్యాసాలు చేస్తోంది. ఈక్రమంలోనే పౌర విమానాలకు ఆటంకం కలగకుండా 'నోటీస్ టు ఎయిర్‌మెన్' జారీ చేశారు. ఈ చర్యలు సరిహద్దు భద్రతను బలోపేతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను తెలియజేస్తున్నాయి. భారతదేశం తన గగనతలంలోకి పాకిస్థాన్ విమానాల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఆగస్టు 24వ తేదీ వరకు పొడిగించింది. బుధవారం రోజు కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి పాక్‌కు చెందిన అన్ని రకాల విమానాలపై ఈ నిషేధం ఉంటుందని స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మళ్లీ ఈ పొడగింపు చేశారు. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్థాన్ కూడా భారతీయ విమానాలను తమ గగనతలంలోకి అనుమతించకుండా విధించిన నిషేధాన్ని ఆగస్టు 24వ తేదీ వరకు పొడిగించింది.

ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ గగనతలంలోకి పాక్ ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. మొదట మే 24వ తేదీ వరకు గగన తలాన్ని మూసివేయగా.. దాన్ని మళ్లీ జూన్ 24వ తేదీ వరకు పొడగించింది. ఆ తేదీ దగ్గరకు రావడంతో.. మళ్లీ జులై 24వ తేదీ వరకు పొడగించింది. ఇప్పుడు ఈ తేదీ కూడా దగ్గరకు వచ్చిన నేపథ్యంలోనే మరోసారి ఆగస్టు 24వ తేదీ వరకు పొడగించింది. ఇదే తరహాలో పాకిస్థాన్ సైతం తన గగన తలంలోకి భారత్ విమానాలకు నిషేధం విధించింది. ఈ పరిణామాల మధ్యనే భారత వైమానిక దళం (%×ూఖీ%) రాజస్థాన్‌లో భారత్–పాకిస్థాన్ సరిహద్దు వెంబడి భారీ స్థాయి విన్యాసాలను ప్రారంభించింది. జూలై 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరగనున్న ఈ వ్యాయామాలు బార్మర్ నుంచి జోధ్‌పూర్ వరకు విస్తరించి ఉన్న ప్రాంతాలను కవర్ చేస్తాయి. ఇలాంటి సైనిక కార్యకలాపాల సమయంలో పౌర విమానాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు 'నోటీస్ టు ఎయిర్‌మెన్' జారీ చేశారు. ఇది సాధారణంగా విమానాలను అనుమతించని ప్రత్యేక గగనతల ప్రాంతాలను సూచిస్తుంది. పౌర ప్రాణ నష్టాన్ని నివారించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రాంతంలో వైమానిక విన్యాసాలు నిర్వహించడం, గగనతల నిషేధాన్ని పొడిగించడం వంటి చర్యలు సరిహద్దులో భద్రతను బలోపేతం చేయడంలో భారత్ నిబద్ధతను తెలియజేస్తున్నాయి. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మే 7వ తేదీన 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. ఆ సమయంలో కూడా ఇలాంటి నోటమ్‌నే జారీ చేసింది. అది పాకిస్థాన్‌తో ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఇలా ఇరు దేశాల మధ్య ఉన్న వివాదం వలన అంతర్జాతీయ విమానయాన మార్గాలు కూడా ప్రభావితం అవుతున్నాయి. ఫలితంగా ప్రయాణ సమయాలు పెరిగి, ఖర్చులు అధికమవుతున్నాయి. ఇరు దేశాలు శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరుపుతున్నప్పటికీ.. సరిహద్దుల్లోని ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.





# సింగరేణిలో 'జలగ'

- దీర్ఘకాలంగా పాతుకుపోయేందుకు ఆర్ఐ-1 యత్నం
- తను వెళ్లడు... ఇంకొకరిని రానివ్వడు...
- బదిలీ అయినా పైరవీతో ఇక్కడే ఉండేందుకు ఉత్సుకత
- ఇక్కడ ఉన్నప్పుడు బాగానే వెనుకేశాడని ఆరోపణలు...?
- సింగరేణి తాసిల్దార్ కార్యాలయంపై ఆయనకు ఎందుకంత ప్రేమ..?
- అధికారుల అండతో మరింత రెచ్చిపోతున్న ఆ ఆర్ఐ..
- కార్యాలయ ఉద్యోగులను తన గుప్పిట్లో పెట్టుకుంటున్న ఆ ఘనుడు..!
- అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమార్కుని వెనుకేసుకొస్తే ఎలా..?
- ఈ అక్రమార్కుడి ఆగడాలకు అంతం ఎన్నడో...!

(పీపుల్స్ డైరీ ఖమ్మం జిల్లా ప్రతినిధి)

ఖమ్మం జిల్లా సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ- 1 మోనార్క్‌లా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిసస్తున్నాయి. గతంలో ఆయన ఆర్ఐ–1 గా వనిచేసిన తాసిల్దార్ కార్యాలయానికి ఎవరినీ రానీయకుండా బెదిరింపులకు పాల్పడుతూ, అడ్డుకుంటున్నట్లు తెలిసింది.. ఆయన ప్రస్తుత బదిలీల్లో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల తాసిల్దార్ కార్యాలయానికి ఆర్ఐ–1 గా బదిలీ అయ్యారు. కానీ ఆయన దృష్టి అంత గతంలో పనిచేసిన సింగరేణి తాసిల్దార్ కార్యాలయం పైనే మక్కువ వుండడంతో ఆయన ఇప్పటికి కూడా సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలోనే కొనసాగుతున్నారు. అలాగే పెనుబల్లి మండల తాసిల్దార్ కార్యాలయం నుండి బదిలీపై సింగరేణి తాసిల్దార్ కార్యాలయానికి రావాలనే ఆశతో అక్కడ ఉన్నటువంటి ఆర్ఐ–1 ను రానీయడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక వేళ ఎవరైనా బదిలీల్లో ఆర్ఐ–1 పోస్టింగ్ కోరుకుంటే వారిని రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకుల ద్వారా బెదిరిస్తున్నట్లు తెలిసింది. దీంతో బదిలీలు జరిగి వారం రోజులవుతున్నా సింగరేణి తాసిల్దార్ కార్యాలయానికి ఆర్ఐ–1 రావడానికి భయపడుతున్నట్టు తెలుస్తోంది. కాగా డిప్యూటేషన్‌పై మళ్లీ సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలోనే కొనసాగాలని ఆర్ఐ–1 రాకని కావాలని అడ్డుకుంటున్నట్టు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.. నరసిం(హ)డు ఓ ఎమ్మెల్యే ద్వారా పైరవీ చేస్తున్నట్లు సమాచారం..

–గతంలో ఇతగాడి పై అనేక ఆరోపణలు..?

సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఒకటి కాదు రెండు కాదు అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోస్టింగ్ మొదలుకొని అక్రమవసూళ్ల వరకు ఆ ఆర్ఐ–1 మొత్తం అవినీతి బాటనే ఎంచుకున్నాడని ఆరోపణలు వస్తున్నాయి... సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో తన తోటి ఉద్యోగులను టార్గెట్‌గా చేసి నచ్చని వారిపై కావాలని ఫిర్యాదులు చేయించి తన పెత్తనంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి... అంతేకాదు ఈ ఆర్ఐ–1 ఏం చేసిన, ఎన్ని ఆరోపణలు వచ్చిన ఉన్నతాధికారులు సైతం సదరు ఆర్ఐ–1 కే సహకరిస్తూ వెనుకేసుకస్తున్నారని రెవెన్యూ శాఖలో జోరుగా ప్రచారం జరుగుతోంది... ఓ ఎమ్మెల్యేతోపాటు ఆ ఎమ్మెల్యే పి.ఏ, ఓ కలెక్టర్ అండ తనకు ఉందని తనను ఎవరూ ఎం చేయలేరని ఆర్ఐ–1 బాహాటంగానే ప్రచారం చేసుకుంటున్నా.... అధికారులు, ఆ ఎమ్మెల్యే వేడుక చూస్తున్నారు తప్ప ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆ శాఖ సింగరేణి తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగుల్లో జోరుగా చర్చ జరుగుతోంది.. సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ–1 అడ్డదారిన పోస్టింగ్ తెచ్చుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఆర్ఐ–1 అగ్రకులం అనే వివక్ష కూడా బాగానే ఉన్నట్లు తెలుస్తోంది... తన దగ్గర పని చేసే వారిని తోటి ఉద్యోగులను ఎవరిది ఏ కులమో అని ఆరాతీసి మరి వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది... ఈ మధ్యకాలంలో డోర్నకల్ టు భద్రాచలం రోడ్ రైల్వే లైన్ మంజూరైన విషయము తెలిసిందే.. మరమ్మత్తు పనుల విషయములో లేనివి ఉన్నట్టుగా... కొన్ని లేకున్నా ఉన్నట్లుగా రికార్డుల్లోకి ఎక్కించి రైల్వే శాఖకే కుచ్చుటోపి పెట్టి కేంద్ర ప్రభుత్వానికే భారీగా గండి కొట్టిన ఆర్ఐ–1 రైల్వేకు సంబంధించిన డబ్బులను అడ్డదారిన అప్పనంగా దిగమింగిన్నట్లు తెలిసింది..

# తడిసిముద్దమవుతున్న తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి)

వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. గోదావరిలో నీటిమట్టం పెరగడంతో భద్రాచలం దిగువన ఉన్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. పర్ణశాల వద్ద సీత వాగులోకి నీరు చేరడంతో, పర్యాటకుల భద్రత దృష్ట్యా నార చీరల ప్రాంతానికి సందర్శకులను నిలిపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం ఇదే స్థాయిలో కొనసాగితే, గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల వల్ల పలు జిల్లాలు ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాజధాని హైదరాబాద్‌లోనూ రోజంతా వర్షం పడుతూనే ఉంది, దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి, రోడ్లపై నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ములుగు జిల్లా వెంకటాపురంలో ఏకంగా 46.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లడంతో అనేకచోట్ల రోడ్లు తెగిపోయాయి, వరిపొలాలు నీట మునిగాయి. కరీంనగర్‌లోని కొన్ని కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి గురువారం నాటికి అల్పపీడనంగా మారిందని, దీని ప్రభావంతో మరో మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

# వార్తలు రాసే ముందు అధికారుల వివరణ తీసుకోండి!

## జర్నలిస్టులకు తహసీల్దార్ యూనియన్ నేతల పిలుపు




**మట్టెవాడ, జూలై 24 (పీపుల్స్ డైరీ):** ఓ ఆన్‌లైన్ పత్రిక విలేకరులు తమపై తప్పుడు వార్తలు రాసి మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఐనవోలు తహసిల్దార్ విక్రమ్ కుమార్ అన్నారు. వరంగల్ నగరం లోని ఐఎంఎ హాలులో వరంగల్ జిల్లా తహసిల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఏకైక శాఖ రెవెన్యూ శాఖ అని, గత ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందని, అయినా అవి ఏమీ పట్టించుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తున్నామని తెలిపారు. ఒక ఆన్లైన్ పత్రిక వారు అసత్య ప్రచురణలు చేసి, బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని వారిపై మాత్రమే ఫిర్యాదు చేశామని, ఎవరికైనా తమపై అనుమానా లు ఉంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని, కానీ ఆర్థికంగా డబ్బులు ఇస్తావా? లేదా? అని బెదిరింపులకు పాల్ప డడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యానని దీంతో పోలీసులను ఆశ్రయించినట్లు తహసిల్దార్ విక్రమ్ కుమార్ తెలిపారు. అలాగే తనకు మీడియా పట్ల అపారమైన నమ్మకం ఉందని, మీడియా, పత్రికా విలేకరులపై కోపంతో కాదని విక్రమ్ కుమార్ వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, ఖిలావరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, హసన్ పర్తి తహసిల్దార్ ప్రసాద్, రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్



**చిట్యాల, జులై 24 (పీపుల్స్ డైరీ) :** రాబోయే రెండు రోజులలో అకాల వర్ష సూచన ఉన్నందున మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను కరెంటు స్తంభాలకు ట్రాన్స్ఫార్మ్ కి దూరంగా ఉంచాలని అకాల వర్షం వల్ల వరదలు సంభవించిన సహాయం కొరకు తహశీల్దార్ కార్యాలయం చరవాణి నెంబర్ 8897622300 కు సమాచారం ఇవ్వాలన్నారు.

## భారీ వర్షాలున్నాయి...జాగ్రత్త!

### తహసీల్దార్ జాలి సునీత



**మొగుళ్లపల్లి జులై 24(పీపుల్స్ డైరీ) :** మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ జాలి సునీత అన్నారు. మరో రెండు రోజులు అకాల వర్ష సూచన ఉన్న ట్లు వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో మొగుళ్లపల్లి మండలంలోని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండగలరు, అలాగే తమ పశువులను కరెంటు స్తంభాలకు ట్రాన్స్ఫార్మ్ కి దూరంగా కట్టెయ్యగలరని, కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం తో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని అకాల వర్షంతో సహాయం కొరకు ఎదురుచూస్తున్నవారు మొగుళ్ళపల్లి తహశీల్దార్ కార్యాలయం చరవాణి నెంబర్ 889762215కు సమాచారం ఇవ్వగలరని తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తహసిల్దార్ జాలి సునీత ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్‌బి సభ్యత్వ నమోదు

### రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్



**మట్టెవాడ, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం (నేటి)నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుందని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకై 1951లో కలకత్తాలో ఏర్పడిన ఏఐఎస్‌బి దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై పోరాటాలతో పాటు విద్యార్థులలో నేతాజీ ఆలోచనా విధానాన్ని, దేశభక్తిని విద్యార్థులలో పెంపొదించడానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటినుంచి ప్రారంభమయ్యే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినిలు స్వచ్ఛందంగా పాల్గొని నేతాజీ ఆలోచనను మరింత బలపరుస్తూ భవిష్య పోరాటాలను మరింత పటిష్టంగా చేపట్టేందుకు ఏఐఎస్‌బి సభ్యులుగా చేరాలని విద్యార్థి లోకానికి హకీమ్ నవీద్ పిలుపునిచ్చారు.

## మట్టెవాడ నూతన సీఐగా కరుణాకర్



**మట్టెవాడ, జూలై 24 (పీపుల్స్ డైరీ):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్ ఎన్.కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2007 సంవత్సరం ఎస్.ఐ బ్యాచుకు చెందిన కరుణాకర్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. ఇన్స్ స్పెక్టర్ గా ఇంటెలిజెన్స్, సైబర్ క్రైమ్ విభాగాల్లో పని చేయడంతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హన్మకొండ, మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సీఐ తుమ్మ గోపీని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో ఎన్.కరుణాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో మట్టెవాడ నూతన సీఐగా కరుణాకర్ గురువారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు.

## పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పీఠికను చేర్చాలి




**చిట్యాల, జులై 24(పీపుల్స్ డైరీ) :** అన్ని పాఠ్యపుస్తకాల్లో భారత రాజ్యాంగంలోని రాజ్యాంగ పీఠికను చేర్చాలని అదేవిధంగా విద్యార్థులు రాజ్యాంగ విలువలు నేర్చుకునే విధంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలలో దీన్ని చేర్చాలని అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠ్యపుస్తకాల సిలబస్ లో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా రాజ్యాంగ పీఠికను ప్రచురించాలన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేలా సంస్కరణలు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. అదేవిధంగా టీచర్ల శిక్షణలో కూడా దీన్ని భాగం చేయాలన్నారు. దీని ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులు రాజ్యాంగ పీఠిక ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని తెలిపారు. భారత కరెన్సీ నోట్లపై కూడా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రచురించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**ఏన్కూరు, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర జనరల్ (బాలుర)ఏన్కూరు గురుకుల విద్యాలయాన్ని ఆ సంస్థ కార్యదర్శి రమణ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా తరగతి గదులను, వంటశాలను, డార్మెంటరీ, పాఠశాల పరిస రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యా యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యా ప్రమాణాలు పెంపొందేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, ఏటీపీ వేమురాజు పాల్గొన్నారు.



## 317 జీవో బాధితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలి

**చిట్యాల, జులై 24 (పీపుల్స్ డైరీ) :** 317 జీవో బాధితులకు స్థానికత కల్పించి వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం చిట్యాల మండల తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని జిహెచ్ఎం ఎస్ఏ పీఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. జీవో నెంబర్ 25ను సవరించాలని ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని అన్నారు. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్‌కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల



సమ్మెకు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి నాయకులు పాముకుంట్ల తిరుపతయ్య పెద్దపల్లి యోగానంద చారి, బండారి సదయ్య బోడ అనిల్ కుమార్ సుధాకర్ శంకర్ వెంకట రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత మండలాన్నే పట్టించుకోని ఎమ్మెల్యే

### ఇక మిగతా మండలాల పరిస్థితేందో! - బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి



**గణపురం, జూలై 24 (పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు పాఠశాల ఆవరణ, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభం అయి మూడు నెలలు కావస్తున్నా పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులైన మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మతులు చేపించకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించి సంబంధిత అధికారులను ఆదేశించినా ఇంతవరకు పనులు పూర్తిచేసిన దాఖలాలు లేవని వారు పేర్కొన్నారు. సుమారు 400 మంది విద్యార్థినీ, విద్యార్థులున్న మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు పని చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలకు వెళ్లే రోడ్డు విస్తరణ మరమ్మతులకు శిలాఫలకం వేసి ఏడాదిన్నర సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభించ లేదని దీంతో, మోడల్ పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ విద్యాలయం బీసీ బాలికల వసతి గృహం విద్యుత్ సబ్ స్టేషన్, నర్సరీ, మార్కెట్ యార్డ్ గోదాంలకు వివిధ అవసరాలకు లారీలు, వందలాది మంది పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మాజీ పీఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూ దన్ రావు, కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, పిన్నింటి శ్రీనివాసరావు, కట్ల శంకరయ్య, మంద అశోక్ రెడ్డి, ఏడెల్లి మల్లారెడ్డి, గంజి జన్నయ్య, కసిరెడ్డి వెంకట రమణ రెడ్డి, చాడ కిష్ట స్వామి,రామదాసు రాజు, మార్త సుధాకర్, అల్లూరి శీను, హఫీజ్, మామిండ్ల సాంబయ్య, బొప్పనపల్లి రాజయ్య, గాజర్ల చింటూ, తోట్ల రాజ గొల్ల, బోట్ల స్వామి, చెన్నవేని కృష్ణ, ఆకుల తిరుపతి, కోడారి ఓదెలు, ఎలబోయిన భద్రయ్య,గండు శ్రీధర్, వేముల శ్రావణ్,రమణా రెడ్డి, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా గణేష్, రవికుమార్

**చేగుంట (మెదక్), జులై 24 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ మీటింగ్ లో మెదక్ జిల్లాకు చెందిన కర్ణం గణేష్ రవికుమార్ ను రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్‌కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రావు, నందనం కృపాకర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి తెలంగాణ రాష్ట్రం వరకు యోగ కోసం విశేష సేవలు అందించి ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించదానికి విశేష కృషి చేసినాడని, మళ్ళీ తెలంగాణ యోగసనా స్పోర్ట్స్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. గణేష్ రవి కుమార్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వచ్చినం దుకు మెదక్ జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముద్దుల సత్యనారాయణ, మంగ బాలేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మేడ బుజగేం దర్రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నవ్వత్ సురేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## కాసులపాడులో ఉచిత వైద్య శిబిరం




**మొగుళ్ళపల్లి, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కాసులపాడు గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో. డాక్టర్ యాస్మిని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినారు. జ్వర పీడుతులను గుర్తించి ఒకరికి రక్త నమూనా తీసి ల్యాబ్‌కు పంపినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ వర్షాలు అధికముగా ఉండటంవల్ల, నీరు నిలువ ఉండి జ్వరాలు డయేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్ర మంలో ఏఎన్ఎం సులోచన, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా తిరునక్షత్ర వేడుకలు



**ఏన్కూరు, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** మండలం పరిధిలోని నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం లక్ష్మి తాయారు (పద్మావతి) అమ్మవారి పుట్టినరోజు తిరునక్షత్ర వేడుక లు ఘనంగా జరిగాయి. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్ శేషయ్య, ఆలయ అభివృద్ధి ప్రదాత మొగిలి శ్రీనివాసరెడ్డి దంపతులు, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరన్నను దర్శించుకోవడానికి వెళుతున్న భక్తాదులు...

**పెద్దకడబూరు, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** పెద్దకడబూరు మండల ప్రజల ఆరాధ్య దైవమైన ఉరుకుంద ఈరన్న స్వామిని పాద యాత్రతో దర్శించుకోవడానికి వెళ్తున్న భక్తాతులకు నా తోటి స్నేహి తులతో కలిసి ఉరుకుందుకు వెళ్లే భక్తా దులకు పండ్లు బిస్కెట్లు ఐస్ క్రీమ్ ఇవ్వడం చాలా సంతోషకరమని మబ్బు రమేష్ మాల వీరేష్ మోట్రు నరసింహ వారు అన్నారు.

## యూనివర్సిటీ భూములను పరిరక్షించండి!

### కేయూలో సమస్యలను పరిష్కరించాలి - కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల వినతి

**మట్టెవాడ, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ హియరింగ్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం కలిసి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్.డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్.డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, బిఆర్ఎస్.వి యూనివర్సిటీ అధ్యక్షులు భైరపాక ప్రశాంత్, ఎస్ఎస్.డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కమ్మర్పల్లి శివలు మాట్లాడుతూ 1976లో ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీకి అప్పటి రెవెన్యూ అధికారులు 720 ఎకరాలను ప్రతిపాదించగా యూనివర్సిటీకి కేవలం 670 ఎకరాలను మాత్రమే అప్పగించారు. ఈ 670 ఎకరాలలో ప్రభుత్వ అవసరాలకు దాదాపు 72 ఎకరాలను తీసుకుంది. అలాగే ఇతరుల ఆధీనం లో దాదాపు 40 నుంచి 50 ఎకరాల వరకు కబ్జాలకు గురైందని తెలిపారు. ప్రస్తుతం యూని వర్సిటీ మధ్యలో నుండి వెళ్లిన కాకతీయ కెనాల్ పరిసర ప్రాంతాలు యూనివర్సిటీ అవసరాలైన భవనాలు, ఇతర అవసరాలకు అనుకూలంగా లేవు. యూనివర్సిటీకి భవిష్యత్తులో నూతన కోర్సులు ఇచ్చే అవకాశం ఉన్నందున వాటికి సరిపడా భవనాలు, విద్యార్థులకు హాస్టల్స్, రీసెర్చ్ సెంటర్ల కోసం అధిక మొత్తంలో భూమి అవసరం ఉంటుంది. యూనివర్సిటీ పాలకమండలి జూన్ 17న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 15 ఎకరాల యూనివర్సిటీ భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం చాలా దురదృష్టకరమని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని ఇతర ప్రభుత్వ



భూములలో నిర్మించాలని, అలాగే గతంలో విజిలెన్స్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టును రిలీజ్ చేసి, యూనివర్సిటీకి హద్దులు నిర్వహించి చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చెయ్యాలి, యూని వర్సిటీలో ఉన్న ఎస్.ఎఫ్.సి కోర్సులను రెగ్యులర్ చెయ్యాలి, యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతిని కల్పించాలి, యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల నిధులు కేటాయించాలి, విద్యార్థులకు సరిపడా నూతన హాస్టల్స్ నిర్మించాలని తదితర డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్.డిఎస్ నాయకులు పోలబోయిన రాజు, డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పల శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**హనుమకొండ, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి న్యాయవాద మిత్రులకు, లీగల్ సెల్ కమిటీ న్యాయవాదులకు స్వీట్స్ పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ శివరాజ్,వద్ది రాజ్ గణేష్, జనార్దన్ గౌడ్, సహోదర్ రెడ్డీ, శ్యామసుందర్ రావు,రంజిత్ వెంకటేశ్వర్ రావు, శ్రీరామ్ కిరణ్,వేణు పటేల్,రవి, అరుణ,ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్ తో పాటు లీగల్ సెల్ కమిటీ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐటీ మంత్రిగా రాష్ట్ర రూపురేఖలు మార్చిన నేత కేటీఆర్

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

**గణపురం, జూలై 24 (పీపుల్స్ డైరీ):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ఐటి రంగంలో తెలంగాణ రూపురేఖలు మార్చిన మహనీయుడు కేటీఆర్ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈ మేరకు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. చాలామంది నాయకులకు కొడుకులు ఉంటారు కానీ తండ్రి తగ్గ తనయుడిగా కేటీఆర్ పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విశ్వ నగరంగా కావడానికి ఎంతో కృషి చేశారు. నేను ఈ మధ్యకాలంలోనే అమెరికా పర్యటన చేసి వచ్చిన అమెరికా కంటే కూడా మన హైదరాబాద్ తక్కువ కాదు అమెరికాలో ఒక పట్టణంలో రెండు హై టవర్స్ ఉంటాయి. కానీ మనం ఈరోజు హైదరాబాద్ లో వెస్ట్ సైడ్ వెళ్తే మొత్తం పెద్ద పెద్ద ఆకాశాన్ని అందుకునేటువంటి టవర్లు ఉన్నాయి. నేడు హైదరాబాదు అనేక పారిశ్రామిక రంగాలకు సెంటర్ పాయింట్గా ఈరోజు ఎంతో మందికి ఉపాధిని ఇచ్చేటువంటి కార్యక్రమాలు ఆయన 10 సంవత్సరాల కాలంలో ఎంతో చొరవ చూపెట్టి ప్రపంచంలో అనేక పెద్ద సంస్థ లైనట్టువంటి మైక్రోసాఫ్ట్ గాని, గూగుల్ గాని అదేవిధంగా ఎన్నెన్నో పెద్ద సంస్థలన్నీ కూడా హైదరాబాద్ తీసుకొచ్చి, అదేవిధంగా ఫార్మా రంగంలో కూడా ఎన్నో పెద్ద పరిశ్రమలు ఇక్కడ తీసుకురావడంతో పాటు ఒక పెద్ద సిటీ ఉండాలి అని ఒక ఫార్మా సిటీని కూడా పెద్ద మొత్తంలో ల్యాండ్ సేకరించి పరిశ్రమలు పెట్టడానికి ఎంతో ముందు చూపునటువంటి నాయకుడు కేటీఆర్ అని అన్నారు. మన వరంగల్ జిల్లాలో కూడా కాకతీయ టెక్స్టైల్ పార్కును ఈరోజు మన ప్రాంతం నుంచి భీమండికి అదేవిధంగా మహారాష్ట్ర, బొంబాయి ప్రాంతాల్లో కెళ్ళి ఉద్యోగాలు చేసుకోవడం ఎందుకు మన బిడ్డలు మన దగ్గర చేసుకోవాలని ఉద్దేశంతోటి ఒక మెగా టెక్స్ టైల్స్ ఏర్పాటు చేశారు. మన భూపాలపల్లి పట్టణాన్ని కూడా వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఉండి దాదాపు ఒక 50 కోట్ల రూపాయలు తోటి డ్రింకింగ్ వాటర్ సమస్య గురించి గానీ, ఈరోజు మన ప్రాంతంలో ఉండేటువంటి వాళ్లకు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు, మనకు మెడికల్ కాలేజ్ రావడానికి కూడా ప్రత్యేక చోరువ తీసుకొని అది వచ్చే వరకు చూసినటువంటి నాయకుడు, భూపాలపల్లిలో ట్రాఫిక్ని దృష్టిలో పెట్టుకొని ఒక బైపాస్ రోడ్డు రావడానికి కూడా సహకరించి నటువంటి నాయకుడు కేటీఆర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువకుల్లో యువకుడిగా పెద్దల్లో పెద్దవాడిగా అందరిలో అందరివాడిగా ఉండి ఈరోజు ప్రసంశలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడిపెల్లి మదుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవి, కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, నియొజకవర్గ కెటిఆర్ సేన అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, జిల్లా నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు, పిఎసిఎస్ డైరక్టర్ రాందాసు రాజు, యూత్ అధ్యక్షులు పవన్, గ్రామశాఖ అధ్యక్షులు అల్లురి శ్రీను, కృష్ణ, రాజయ్య, అఫ్జల్, ఈర్ల రాజు, ఈజిగిరి తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన కేటీఆర్ సేన



**గణపురం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఅర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకంట్ల తారకరామా రావు (కెటిఆర్) జన్మదిన పుష్కరించుకుని గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా బిఅర్ఎస్ పార్టి ఆధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, కేటీఆర్ సేన నియోజకవర్గం అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గణపురం, జూలై 24 (పీపుల్స్ డైరీ):** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, పిన్నింటి శ్రీనివాస్ రావు, మంద అశోక్ రెడ్డి, ఏడేల్లి మల్లా రెడ్డి, గంజి జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణ రెడ్డి, రామదాసు రాజు, మార్త సుధాకర్, అల్లూరి శీను, హఫీజ్, మామిండ్ల సాంబయ్య, బొప్పనపల్లి రాజయ్య, గాజర్ల చింటూ, తోట్ల రాజ గొల్ల, బోట్ల స్వామి, చెన్నవేని కృష్ణ, ఆకుల తిరుపతి, కోడారి ఓదెలు, ఎలబోయిన భద్రయ్య, మూల యాకయ్య గౌడ్, వేముల శ్రావణ్, రమణా రెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలి

**ఏన్కూర్, జులై 24 (పీపుల్స్ డైరీ) :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు జన్మదిన వేడుకలు గురువారం ఏన్కూర్లోని ప్రధాన సెంటర్ లో ఘనంగా జరిపారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్, దివంగత బానోత్ మదన్ లాల్ సతీమణి బానోత్ మంజుల మదన్ లాల్ ఆదేశాల మేరకు, మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కేటీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు, పండ్లు పంచిపెట్టి, కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్గా బానోత్ మంజుల మదన్ లాల్ను నియమించాలని కేటీఆర్ను కోరారు. ఈ కార్యక్రమంలో బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, యాంగ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, భూక్య శివ, ఇంజం పుల్లయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కొనకంచి కొండలరావు, కూరాకుల వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, అజ్మీర రైలు, భద్రమ్మ, నర్మద, అశోక్, కొండయ్య, ప్రసాద్, దుంపల వినోద్, గణేష్ బాబు, నాగరాజు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి స్ఫూర్తి కేటీఆర్



**పినపాక, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పినపాక మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య ఆధ్వర్యంలో జానంపేటలో గల ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పినపాక, జానంపెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు బ్రెడ్, అరటి పండ్లు అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నేటి యువతరానికి పూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు




**చిట్యాల, జులై 24 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంలో భారీ ఎత్తున పార్టీ జిల్లా మండలం గ్రామ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు కేటీఆర్ అభిమానులు పాల్గొని అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అలాగే బస్టాండ్ ఆవరణలో ప్రజలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. తెలంగాణలో ఐటి రంగంలో ముఖ్యంగా పట్టణాభివృద్ధి రంగంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణంలోని ప్రజలకు మెరుగైన జీవనానికి కేటీఆర్ కృషి చేయడం జరిగిందని అలాగే దాదాపు వేలాది నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగాలు దక్కడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ కేటీఆర్ సేన మండల అధ్యక్షులు తిరుపతి పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి జిల్లా మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు బుర్ర శ్రీధర్ గౌడ్ బైరం భద్రయ్య పిట్ట సురేష్ బాబు ఏడుకొండ రాజేందర్ మడికొండ రవీందర్రావు ఏలేటి లడ్డు రాజు పెరుమాండ్ల రవీందర్ గౌడ్ కట్కూరి రాజేందర్ చిలుముల రమణాచారి మల్లయ్య రాయమల్లు మొలుగూరి రాకేష్ వీణవంక శ్రీదేవి చిధిరాల సరోజన సుమలత కరుణ రాజు ఎల్ఐసి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామన్న నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి

**మొగుళ్లపల్లి, జులై 24(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో గురువారం రోజున మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి. రామన్న జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి రావుతో పాటు మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బల్గురి తిరుపతి రావు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజల కష్టాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కాబోయే ముఖ్యమంత్రి కేటీ రామన్నని, నిరంతరం పేద ప్రజల తరఫున పోరాటం చేసే రామన్నకు ఆఆరోగ్యంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవునూరి కుమార్, గ్రామ అధ్యక్షులు, గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్, మల్లారెడ్డి, గుడిమల్ల రమేష్, నరెడ్ల రాజు, యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, మండల, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం, నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేందర్, ఆకినపల్లి చిరంజీవి, శ్రీనివాస్ ,బండరి రామస్వామి, భద్రయ్య, సాంబయ్య, కేటీఆర్ సేన , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## ఐటీ రంగానికి దార్శనికుడు కేటీఆర్

**ఆత్మకూర్, జులై 24 (పీపుల్స్ డైరీ) :** ఆత్మకూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు గురువారం బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేవలు, తెలంగాణ అభివృద్ధికి అందించిన కృషిని స్మరించుకుంటూ కార్యకర్తలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ ఐటీ రంగంలో తెలంగాణను దేశవ్యాప్తంగా గుర్తింపుదక్కేలా చేసిన దార్శనికుడు అని, ఆయన నాయకత్వం యువతలో నూతన ఆశావాహితను నింపుతోందని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి డైరెక్టర్లు, ఫ్యాక్స్ డైరెక్టర్లు నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ (ఫ్యాక్స్ డైరెక్టర్), ఎండి అంకుష్, రేవూరి ప్రవీణ్ రెడ్డి, భాష బోయిన సాగర్, కొమ్ము కుమారస్వామి, ఆంద్రు విశ్వేశ్వర్ రెడ్డి, పూజారి రాము, భాష బోయిన సదానందం, డాక్టర్ పైడి, పొగాకుల సంతోష్, బిక్షపతి, వెల్డి కోటయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, మండల తిరుపతి రెడ్డి, కట్కూరి విజయేందర్ రెడ్డి, భాష బోయిన ఐలయ్య, భయ్యా కుమారస్వామి, కరివేద మహేందర్ రెడ్డి, నాగిల్లి రాజు, బగ్గి అశోక్, మంద రవి, కోగిల రవీందర్ , పూర్ణ చందర్ పాల్గొన్నారు.

# 1600 మంది విద్యార్థుల ప్రాణాలను తీసిన పాపానికి పతనమైన బిఆర్ఎస్ పార్టీ

- వరి వేస్తే ఉరి అన్న చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీది
- ఖమ్మంలో పత్తి రైతులకు బేడీలు వేసిన
- చరిత్ర కెసిఆర్, కేటీఆర్ లది
- తెలంగాణ రాష్ట్రంలో బాగుపడ్డ
- కల్వకుంట్ల కుటుంబమే నని చరిత్ర చెప్పిన సత్యం
- రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ధ్యేయం
- కూడు గూడు గుడ్డ పేద ప్రజలకు అందించడమే
- కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మహాలక్ష్మి పథకం కింద మహిళలను ఆర్థికంగా
- బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూరునాగారం,జూలై24 (పీపుల్స్ డైరీ):** 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు పార్టీనీ నమ్మి మోసపోయారు, నీళ్లు నిధులు నియామకాలు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసింద్రు. ధనీక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబం మాత్రం కోటీశ్వరులు ఐఎంద్రు. రాష్ట్రంలో దొరల పాలన అంతమైంది. ఏ ఒక్క ఎలక్షన్ హామీను కూడా నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబం మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నమ్మి ప్రజలను నట్టేట ముంచాడు. ప్రజలను ఆశల పల్లకి ఎక్కించి తను అధికార పల్లకి ఎక్కాడు, బంగారు తెలంగాణ అని చెప్పి ప్రజలను భ్రమలో ఉంచి, కొడుకును బిడ్డను అల్లుడ్ని అధికార పీఠం ఎక్కించి అంతా దోచుకొని తెలంగాణను రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల పాలు చేసింద్రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల కరెంటు ఉచితం 500 రూపాయలకే గ్యాస్, సన్న బియ్యం, 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా,పంట నష్టపరిహారం, ఆరోగ్యశ్రీ 10 లక్షలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు 55వేల ఉద్యోగాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు పండించిన పంటకు మద్దతు ధర అడిగితే ఖమ్మంలో పత్తి రైతులకు బేడీలు వేయించిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది అక్రమ ఇసుక దందా చేస్తున్నందుకు అడ్డుపడ్డ దళితులను నరెళ్ళలో పోలీస్ స్టేషన్లో పెట్టి దేనికి పనికి చేయకుండా కుట్టించిన చరిత్ర కేటీఆర్ది కేసీఆర్ది,దళితులను మల మూత్రములు కడుక్కునే నీటిని తాగించిన చరిత్ర దొరలది. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన చరిత్ర కెసిఆర్ ది,దళితులకు మూడెకల భూమి ఇస్తానని మోసం చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది,ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఏటూరూ నాగారం జూలై 24 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లా బిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్పార్టీ ఇన్చార్జి బడె. నాగజ్యోతి ఆదేశం మేరకు గురువారం బస్టాండ్ ఆవరణలోని తెలంగాణతల్లి విగ్రహం ముందు బీఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు కెటీఆర్ జన్మదిన వేడుకను బి.ఆర్.ఎస్పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకనుఘనంగా చేయడంజరిగింది.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్,తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్రావు, పిఏసి ఎస్చైర్మన్ కూనూరుఅశోక్గౌడు,తాడూరిరఘు,దన్నపునేని కిరణ్, గండేపల్లి నర్సయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కూనూరుమహేష్గౌడ్,మాజీసర్పంచ్ఈసంరామ్మూర్తి, కుమ్మరిచంద్రబాబు, లోటపెటలరాజేష్,అల్లిశ్రీనివాస్,దొడ్డ కృష్ణ, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, పల్ల రఘు, కొండగొర్ల తిరుపతి,ఈసం స్వరూప, గారఆనంద్, పర్వతాల ఎల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ మాదరిరామయ్య,వావిలాలపోశయ్య,దేపాకశ్రీరామ్,దడిగలలక్ష్మణ్,కొండాయిచిన్ని, ఎండిషఫీ, బాసానిశేఖర్,రామటేంకి రాజకుమార్,కన్నెబోయినరాజు యాదవ్,మ వావిలాల ముత్తయ్య,పరికివేణు,కటుకూరిరాఖీ,వావిలాలకిషోర్,వావిలాలరామ్నర్సయ్య, ఆతుకూరి రాంబాబు,దేవులపల్లి సమ్మయ్య,వెంకట్రెడ్డి,బండిలక్ష్మి,బి.ఆర్.ఎస్పార్టీనాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మరణానంతరం జీవించి ఉండడమే శరీర దానం

**కాల్చుడు,పూడ్చుడు కన్నా మరో ఇద్దరికీ కంటి చూపు, వైద్య విద్యార్థులకు పరిశోధనకు ఉపయోగ పడుదాం**




**హనుమకొండ,జూలై24 (పీపుల్స్ డైరీ) :** మరణానంతరం కూడా జీవించేందుకు అవకాశం ఉన్న ఏకైక మార్గం అవయవ దానం అని 12వడివిజన్ కార్పొరేటర్ కావటి కవిత అన్నారు. దేశాయిపేటలో స్వర్ణభారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ, తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పాలడుగుల సురేందర్, నిర్మల మరణానంతరం వారి అవయవాలు నేత్రాలు శరీరం దానం చేసేందుకు ఆమోదం తెలుపుతూ విల్లింగ్ పత్రం సమర్పించారు.ఈసందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కవిత మాట్లాడుతూ బ్రతికినంత కాలం ప్రజల్లో ఉండి మరణానంతరం ఉపయోగపడే మన అవయవాలు, శరీరం,నేత్రాలు వైద్య విద్యార్థుల పరిశోధనల కోసంచూపులేని వారి కోసం పనికొచ్చే వాటిని కాల్చడం వల్ల, పూడ్చడం వల్ల మానవ సమాజానికి ఏ విధమైన లాభం లేదని అటువంటి గొప్ప కార్యం సమాజానికి పనికొచ్చే విధంగా ఉపయోగ పడడం దీనిని ముందస్తుగా వైద్య కళాశాలకు అసోసియేషన్ వారికి తెలియజేయడం చాలా గొప్ప విషయమని దీనిని ప్రతి ఒక్కరూ అనుసరిస్తే భవిష్యత్ తరాలు వైద్యంపట్ల ఎక్కువ పరిశోధనలుచేసి బ్రతికున్న వారికి వైద్యం అందించే అవకాశాలుంటాయని అన్నారు. తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ.. మరణానంతరం కుటుంబ సభ్యుల సహకారంతో పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అందించేందుకు సమాచారం అందిస్తే తామే తీసుకెళ్తామని దీనికి అందరూ సహకరించాలని అప్పుడే వైద్యపరిశోధనలో కొత్త మార్పులు తీసుకురాగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలడుగుల సురేందర్,నిర్మల మాట్లాడుతూ సమాజానికి పనికొచ్చే అవయవాలు వృధా చేయడం కన్నా మరో నలుగురికి కంటిచూపు ఇవ్వడం అవయవాలు పనికి రావడం శుభ పరిణామం అని దీంట్లో మరణానంతరం భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉన్నదన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్థానికులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

**ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**వివిధ పార్టీల నుంచి సిపిఐలో భారీ చేరిక**



**హనుమకొండ,జూలై24 (పీపుల్స్ డైరీ) :** కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐరాష్ట్ర సహాయకార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐజిల్లా కార్యాలయంలో బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్, జితేందర్నగర్కు చెందిన వివిధపార్టీల వారు 100కుటుంబాలు సిపిఐపార్టీలో చేరారు.ఈ సందర్భంగా సిపిఐలో చేరిన వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు, ఇండ్లు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. హనుమకొండ నగరంలో నిరుపేదలైన గుడిసెవాసులకు అర్హులైన పేదలకు గతంలో వారి పేరుపై కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,రాష్ట్రసమితి సభ్యులు అదరిశ్రీనివాస్,ఎన్ఎ స్టాలిన్,జిల్లాసహాయకార్యదర్శులుతోటబిక్షపతి,మద్దెల ఎల్లేష్, నాయకులుఎదునూరివెంకట్రాజం,బత్తిని సదానందం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటీ రాజేందర్, మాలోత్శంకర్, కొట్టే వెంకటేష్, అలువాల రాజు, కోడెపాక బాబు, బొమ్మకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐలో 100 కుటుంబాలు చేరికలు..**

సిపిఐలో చేరిన వారిలో ఎర్రచంద్రమౌళి, లింగాల ఇమ్మానియాల్,దక్కప్రభాకర్,బుర్రివిజయ్కుమార్, కంకణాల దేవేందర్,గాజులజగన్నాథం,పెండాలరవికుమార్, గాజుల సంపత్, గాజె కుమార స్వామి, చెడుపల్లి పరశురామ్, గణిపాక రజిన్ కుమార్, ఎర్ర రూప, హర్షం సమ్మక్క, చెడుపల్లినిర్మల, గణిపాక స్వరూప, కేతిరి సాంబతో పాటు 100 కుటుంబాలు ఉన్నాయి..

## క్రాంతి హాస్పిటల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



**కేసముద్రం,జూలై 24(పీపుల్స్ డైరి):** మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి హాస్పిటల్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన మహబూబాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి సుదూర ప్రాంతాల నుంచి వైద్య నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని, సామాజిక సేవసాటి మనిషికి సహాయంచేసే అత్యంత గౌరవ ప్రదమైన వైద్యవృత్తిలోమరింత అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యేహాస్పటల్ యాజమాన్యంశాలువాతోసత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంటసంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రునాయక్,బండారుదయాకర్,జిల్లాయూత్కాంగ్రెస్అధ్యక్షులుసురేష్,జిల్లా నాయకులు, మండలనాయకులు,పట్టణ నాయకులు, మాజీప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా హాస్టల్ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్



**కేసముద్రం,జూలై 24 (పీపుల్స్ డైరి) :** మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన,ఎస్సీ బాలుర హాస్టల్ను మహబూబాబాద్ శాసన సభ్యులు డా భూక్యా మురళీ నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్, త్రాగునీటిని, టాయిలెట్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్లో నిల్వఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంటసంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లంనాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్రావులమురళి,మాజీపిఏసిఎస్ చైర్మన్ బండారువెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రునాయక్,బండారుదయాకర్,జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణనాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నవ తరానికి మార్గదర్శకుడు కల్వకుంట్ల తారకరామారావు



**కరీమాబాద్, జులై 24(పీపుల్స్డైరీ):** బంగారు తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచి లాంటివాడు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి నేటి యువతకు ఆదర్శ ప్రాయుడైన కల్వకుంట్ల తారక రామారావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందత్సవంతో తన జీవితాన్ని గటిస్తు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నతమైన పదవులలో రాణించాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు, కేటీఆర్ జన్మదిన సందర్భంగా డివిజన్లోని సి,ఆర్సి, సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై కేకును కట్ చేసి ప్రజలకు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. కల్వకుంట్ల తారక రామారావు మంత్రిగా కొనసాగినప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషిచేసినాడని, ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి అనిఅటువంటి మరుపల్ల రవి అన్నారు.నేటి యువత కేటీఆర్ మరల ముఖ్యమంత్రిగా రాణించాలని కోరుకుంటున్నారన్నారు అయన అన్నారు.తెలంగాణలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేశారని, పేద ప్రజల బాగోగులు గుర్తించి వారికి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంలో కేటీఆర్ పాత్రం ప్రధానమైనదని కార్పోటర్ మరుపల్లి రవి కొనియాడారు. సాంకేతికరంగలో యువతకు ఉపాధి కల్పించడంలో ప్రముఖపాత్ర హించాడని అందుకే ఆయన నవతరానికి ఎంతో ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్, కన్వీనర్లు మరుపల్లగౌతం, శెట్టి మోహన్దెరాజు, చీర రమేష్, తౌటం నరసింహ, గోనె మధు,పోలె పాకమల్లేశం వేల్పుగొండ నర్సింగం చింతపట్ల ప్రశాంత్ నరిగె సధానందం నామాల అరవింద్ కనుకుంట్ల వంశీ కుమార్, ఖలీల్, ఆకు తోట శ్రీనివాస్, మహిళా నాయకురాలు ఆవు నూరి సునీత,నంద కొమురమ్మ ,అను జ్యోతి, తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**ఆళ్ళపల్లి జూలై 24(పీపుల్స్ డైరీ)**తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు) యూఎస్పీసీ నాయకులు జోగా రాంబాబు ఇస్లావత్ హాథిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల యొక్క అనేక రకాల సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వాటిని ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందన కరువైందని ఖండిస్తూ మూడు దశల వారీగా పోరాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగా 23,24 వ తారీఖున మండల స్థాయిలో ఎమ్మార్వోల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి మెమోరాండం పంపించేందుకు వినతిపత్రాన్ని అందించామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్స్, డి ఏ లు, ఆర్థికపరమైనటువంటి అంశాలన్నీ వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సమస్యల మెమోరాండాన్ని ఎమ్మార్వో సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూ ఎస్ పి సి నాయకులు అగ్గి రామకృష్ణ భోజ్య సురేష్ నాగేశ్వరరావు రామయ్య భావసింగ్ తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపు లీకేజీలను సరిచేసిన మునిసిపల్ సిబ్బంది



**కరీమాబాద్,జులై24(పీపుల్స్డైరీ):** వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని. 36వడివిజన్పుప్పాల గుట్టలో వివిధ ఏరియాలలో మంచి నీటి సరఫరాకు చెందిన పైప్ లైన్లు లీకేజీ జరిగి వృధాగా పోతున్న మంచినీటి సరఫరాను తెలుసుకొని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సామాజికకార్యకర్త ఎల్. శ్రీనివాస్ సంబంధిత అధికారులకు గురువారం తెలియ పరచడంతో స్పందించిన సంబంధిత యంత్రాంగం లీకేజీలైనటువంటి నల్లాలను సరి చేయించడంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుక



జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి జులై 24 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలివద్ద బీఆర్ఎస్పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేశారు.ఈకార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడిమహిపాల్రెడ్డి, సోషల్మీడియాఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ ,సీనియర్ నాయకులు గుండా ప్రతాప్రెడ్డి,దుగ్యానిసమ్మయ్య,వెంకటేష్ యాదవ్ ,వేముల సమ్మయ్య, చెవులకొమురయ్య,సాతూరి చంద్రమౌళి,అల్ల కొండా రాజు, ఇరువాళసతీష్,ఎంకేయాదవ్,కోరేరాజ్కుమార్,హింగేభాస్కర్,రాజా శ్రీనివాస్రెడ్డి,మాధవరావు,దూలంసుధాకర్,ప్రసాద్,యూత్నాయకులు శ్రీకాంత్ యాదవ్,ఊట్కూరి కార్తీక్,నవీన్,భగవాన్గౌడ్,కార్తిక్, ఆర్కెరాజ్కుమార్, అనిల్, రవి, మహిళానాయకులుభాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి : మంత్రి రాజనర్సింహా

## ఆందోల్ నియోజకవర్గంలో మంత్రి పర్యటన

**సంగారెడ్డి జూలై 24(పీపుల్స్ డైరీ):** చౌటుకూరు మండలం లో ప్రవేట్ హోటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . హోటల్‌లో తయారు చేస్తున్న వంటకాలను, బేకరీ ఉత్పత్తులను పరిశీలించారు. ఫుడ్ సెఫ్టీనిబంధలను పాటించాలని నిర్వాహకులను కోరారు. అందోల్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా చౌటకూరు మండలం లోని సుల్తాన్ పూర్ లో 4 ఎకరాల విస్తీర్ణం లో నిర్మిస్తున్న కేజీబీవీ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీటితో పాటు నూతన పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాలకు జోగిపేట ఆర్ డి ఓ పాండుతో కలసి స్థల పరిశీలన చేశారు. వీటితో పాటు సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీ కంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.జేఎన్టీయూ కాలేజీ విద్యార్థుల కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అందజేసిన 100 సైకిల్స్ ను పరిశిలించారు.జేఎన్టీయూక్యాంపస్‌లోమంత్రిదామోదర్ రాజ నర్సింహ సైకిల్ పై తిరిగి తన సంతోషంను వ్యక్తం చేశారు .సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీలో అధునాతన ఆడిటోరియం ను ,200 ఫీట్లటవర్‌ను,అత్యాధునిక సైన్స్‌ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు అనంతరం , సంగుపేట నుండి అందోల్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. అందోల్ లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ , హాస్టల్ లు , 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అందోల్ లలో నిర్మిస్తున్న విద్యాసంస్థలు , కాలేజీ , హాస్టల్ లను కలుపుతూ నూతన బస్సు షెల్టర్స్ , బస్సు స్టాప్ లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే, అందోల్ ఆర్‌డిఓ కార్యాలయం , మున్సిఫల్ షాపింగ్ కాంప్లెక్స్, ఐసిడి స్ భవన నిర్మాణాలకు స్వామి వివేకానంద పార్క్ ఏర్పాటు కు అవసరమైన స్థల సేకరణ చేయాలని ఆర్‌డిఓ పాండు ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. అనంతరం, వట్ పల్లి మండలంలో పర్యటించారు . వట్ పల్లి మండల కేంద్రం లో నిర్మిస్తున్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. వట్‌పల్లిలోని రాజనర్సింహా వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించారు . వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు . మండల కేంద్రం లో ప్రధాన రోడ్డు విస్తరణ పనుల పై అధికారులతో చర్చించారు. అలాగే , మండలం లో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ , తహసీల్దార్ కార్యాలయాల, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాల కోసం స్థల సేకరణ చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాయికోడ్ మండల పర్యటనలో భాగంగా చిమ్నాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ ట్రయినింగ్ సెంటర్ పనులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ చర్చించారు . చిమ్నాపూర్ లో సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. కుశనూర్ నుండి రాఘవాపూర్ వెళ్లే రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రిదామోదర్ రాజనర్సింహ.అనంతరం, మునిపల్లి మండలం కంకోల్ లో నిర్మిస్తున్న ప్రాథమికఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. మండలంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన పలు అభివృద్ధి , సంక్షేమ



కార్యక్రమాల పై మంత్రి దామోదర్ రాజనర్సింహ మండల ముఖ్య నాయకులతో చర్చించారు .ఈ పర్యటనలో ఆర్‌డిఓ పాండు , త్రిష రాజనర్సింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగన్ మోహన్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , డి సి సి బి సభ్యులు శేరి జగన్ మోహన్ రెడ్డి , చౌటకుర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , ఎంపీపీ రాంరెడ్డి ,పీఏసీఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య , సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు . ముఖ్య నాయకులు , యువ నాయకులు వినయ్ కుమార్ గౌడ్, పృథ్వీ రెడ్డి, మండల రెవిన్యూఅధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు .

## ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**హుస్నాబాద్, జులై 24, (పీపుల్స్ డైరీ) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రసాద దాత జె ఎస్ ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మొదట భీమ దేవర పల్లి మండలం కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుస్నాబాద్‌లోని జెఎస్ఆర్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగానిర్వహించారు.నియోజకవర్గంలోఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మమేకం అవుతున్న జెఎస్ ఆర్ జన్మదిన వేడుకలు జెఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృక్ష ప్రసాద దాతగా,వేసవిలో దాహార్తి నీ తీర్చుతూ బాటసారిల మన్ననలు పొందారు.ప్రతి సంవత్సరం కొత్త కొండ జాతరలో పర్యావరణ పరిరక్షణ కోసం ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం చేస్తున్నాడని,రోడ్డులేని పలు గ్రామాలకు సొంత నిధులతో మట్టి రోడ్లు వేపించారని అన్నారు.నిరుపేదలకు తన వంతుగా ఆర్థిక సహాయంఅందిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పేదలకు తన వంతుగా అండగా నిలుస్తున్నారని అన్నారు.జె ఎస్ ఆర్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆకాంక్షించారు.ఆయన అభిమానులు బీజేపీ నాయకులు ఆయా మండలాల్లో కేక్ కట్ చేసి జె ఎస్ ఆర్ కి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జె ఎస్ ఆర్ అభిమానులు బారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు సహకారాలు అందించాలి...జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా మెదక్‌జిల్లా
ప్రభుత్వ పాఠశాలల సమర్థవంతంగా నిర్వహణ కలెక్టర్
జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల
పదవ తరగతి సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
జిల్లాలో అన్ని ఎరువుల పురుగుమందుల షాపుల నిరంతర తనిఖీకి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తి,మెదక్ జులై 24(పీపుల్స్ డైరీ) :** గురువారంనాడు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని, వెల్దుర్తి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం,ఆరోగ్యం పట్ల ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్స హించాలని అన్నారు. అదేవిధంగా వెల్దుర్తి మండలంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌను కలెక్టర్ పరిశీలించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చేయడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడా కూడా ఎరువులు కొరతలేదని,ధరలు పట్టిక పరిశీలించారు.ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు.

# నాణ్యమైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యం

ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగం పెంచాలి
బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల
నాణ్యమైన మెనూ అందించాలి : రాహుల్ రాజ్

**వెల్దుర్తి మెదక్ ప్రతినిధి జూలై 24(పీపుల్స్ డైరీ)** గురువారం వెల్దుర్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడారు నాణ్యమైన వైద్య సేవలు, ఇందిరమ్మ ఇండ్ల సమర్థ





పురోగతి, సంక్షేమ శాఖ వసతి గృహాల పనితీరుపై సుడిగాలి పర్యటన నిర్వహించిన కలెక్టర్ వెల్దుర్తి మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని దానికి అనుగుణంగా జ్వరాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు ఉత్తమ వైద్య సేవలు లక్ష్యంగా పనిచేయాలన్నారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ద్వారా దశలవారీగా బిల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమవుతుందని తెలిపారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యా సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈసందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో. సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఈటల చేసిన అభివృద్ధి నీకేం తెలుసు కౌశిక్‌రెడ్డి ప్రజానీకాన్ని అడుగు తెలుస్తుంది..

జమ్మికుంట బీజేవైఎంనాయకుడు పసుపునూటి శివ నాగరాజ్

**జమ్మికుంట జులై 24(పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ కి ఈటల రాజేందర్ కి ఏం సంబంధంఅని కొంతమంది చర్చపెడుతున్నారు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో,కరీంనగర్‌లో ఈచర్చ జరుగుతుందని తెలిసి ఆవేదనతో పత్రిక ప్రకటన ద్వారా శివనాగరాజు మాట్లాడుతూ కన్నతల్లి మాతృభూమి మారదు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ హుజురాబాద్. ఈ గడ్డకు 22 ఏళ్ళపాటు నాయకత్వం వహించిన నాయకుడు ఈటల రాజేందర్.7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అంటే వారితో పెనవేసుకున్న మా బంధం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి ఇంటితో ఆయనకు అనుబంధం ఉంది. అది రక్తసంబంధం కంటే గొప్పది. మావి ఆర్థిక సంబంధాలో అవసరాల బంధాలో కావు, ఆత్మబంధువులం.మాది విడదీయలేని బంధం. ఎవరో వచ్చి తెంచితే తెగదు. ఈటల తయారు చేసిన పోరాటాల వీరులం.. మానుకోటలో తూటాలకు ఎదురెళ్లిన వాళ్ళం.చావైన బ్రతుకైన ఒకరికి ఒకరుఅనుకదంతొక్కిన వాళ్ళం. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలో ఎక్కడ ఉద్యమం జరిగినా ఈటల వెంట నడిచి విజయవంతం చేశాం. అందుకే మంత్రి అయ్యాక మాకు ఏం కావాలన్నా చేసి పెట్టారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో అంత అభివృద్ధి చేశారు. జమ్మికుంట హుజురాబాద్ కమలాపూర్ లో పెద్ద పెద్ద హాస్పిటల్ కట్టించారు. కమలాపూర్ దుబ్బలమీద ఎడ్యుకేషన్ హబ్ పెట్టించారు. 5 వ తరగతి నుండి డిగ్రీవరకు సంక్షేమ హాస్టల్స్‌తో కూడిన విద్యాసంస్థలు కార్పొరేట్ స్కూల్స్ తరహాలో కట్టించారు. కమలాపూర్ కాలేజీకి తెలంగాణ స్టేట్‌లోనే డిమాండ్ ఉంది.జమ్మికుంట అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్, కస్తూర్బా స్కూల్స్. వీణవంక, టేకుర్తిలో మోడల్ స్కూల్స్ ఇలా ఎన్నో.. 19చెక్ డ్యాములు కట్టించి కరువుమావైపు కన్నెత్తి చూడకుండా చేసింది ఈట రాజేందర్. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సాయం చేయడంతప్ప మోసం చేయడం తెలియని మాఆత్మీయుడు. ఎన్నికలప్రచారకమేటీ చైర్మన్‌గా సొంత నియోజక వర్గాలను వదులుకొని బీజేపీని గెలిపించడానికి రాష్ట్రమంతా ఈటల తిరుగు తుంటే ప్రత్యర్థులతో చీకటి ఒప్పందాలు చేసుకొని హుజూరా బాద్‌లో బీజేపీనీ ఓడించి ఈటలను హుజూరాబాద్‌కి దూరం చేయాలనే కుట్రలు ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటపడు తున్నాయి. అక్కడ అందరూ కలిసి పనిచేస్తున్నారు కదా. బీజేపీ వర్గమే తన వర్గంగా ముందుకు సాగుతున్నారు కదా.. అక్కడ కమిటీల్లో ఎవరు ఉండాలని పట్టుబట్టలేదు,ఎవరైనామనవారు అని భావించారు.

మరి మీకెందుకు జ్ఞానం లేకుండా కట్టర్ బీజేపీ అని చెప్పుకునే మీరు ఎందుకు విభజించి పాలిస్తున్నారు. మేమందరం పని చేయకపోతే హుజురా బాద్‌లో 76వేల ఓట్లుఎలా వస్తాయి?అంటే నీకు కావాల్సింది బీజేపీ ఎదగడం కాదు, నేను ఎదగాలి,నావర్గమే ఉండాలి అని అనుకోవడమే సమస్యకు మూల కారణం. ఈటల రాజేందర్ కి హుజురాబాద్ కి ఏం సంబంధం అని ప్రశించడమంటే అంతకంటే మూర?త్వం లేదు. తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం మాది. ఇంకో సారి ఇలా మాట్లాడితే ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరించారు.

# మండల పరిషత్‌పై కాషాయ జెండా ఎగరవేయాలి




**కోహెడ జూలై 24 (పీపుల్స్ డైరీ)** సర్పంచ్ లు వార్డు మెంబర్స్ బిజెపి కైవసం చేసుకునేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ లో కోహెడ మండలాన్ని గిఫ్ట్ గా ఇచ్చేవిధంగా పనిచేయాలని పిలుపునిచ్చినబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక బిజెపి కోహెడ మండల కార్యశాల బిజెపి మండల అధ్యక్షుడు జాలిగాం రమేష్ అధ్యక్షతన కోహెడ లో పూసల సంఘం భవనంలో లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్స్ లలో మెజారిటీ గా బిజెపి అభ్యర్థుల విజయానికి అనుసరించవల్సిన కార్యాచరణరూపొందించుకొని మండలంలో బలమైన శక్తిగా అవతరించాలని దిశ నిర్దేశం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కోహెడ మండలానికి 27 గ్రామాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తున్న విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కోహెడ మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్రమంత్రి బండి సంజయన్నకు తోడుగా బిజెపి ప్రజాప్రతినిధులను ఎన్నుకొనేవిధంగా ప్రజల వద్దకు వెళ్లి వివరించాలన్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కోహెడ మండలానికే అత్యధిక నిధులు 27 గ్రామాలకు సుమారు 29.కోట్లు వివిధ అభివృద్ధి పనులకు కేటాయించి అభివృద్ధి చేశారాని మరింత అభివృద్ధి చేసేందుకు మన మండలంలో కాషాయజెండా రేపరేపాలాడించి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులుగా ఎదుగాలని కోరారు బిజెపి మండల అధ్యక్షుడు జాలిగాం రమేష్ మాట్లాడుతూ పార్టీని మండలంలో గతంకంటే ఎక్కువ ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే విధంగా బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి నుండే ప్రతి కాషాయ కార్యకర్త కష్టపడి పనిచేసి గ్రామాల్లో ప్రజల వద్దకు పార్టీని తీసుకెళ్ళే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక బిజెపి బూత్ కమిటీ కార్యశాల లు నిర్వహించాలన్నారు.మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పార్టీ అభ్యర్థుల విజయానికి చేయవల్సిన పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాలిగాం రమేష్, ఖమ్మం వేంకటేశం, మ్యాకల సురేందర్ రెడ్డి, తూటి బాపురెడ్డి, ద్యాగటి సురేందర్, పొన్నాల శంకర్, బినవేణి లక్ష్మణ్, పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్ యాదవ్, చేను తిరుపతి, బొమ్మగాని శివకుమార్, ఖమ్మం సతీష్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, అన్నాడి లక్ష్మారెడ్డి, కక్కర్ల దామోదర్, దావా శేఖర్, కంది సత్యనారాయణ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, బానోత్ సురేష్ నాయక్, పెర్యాల సాగర్ రావు, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, మామిడి కరుణాకర్, ఎర్రవెల్లి హరిదాస్,దాసరి వెంకటేష్, ముంజ సాగర్, జాలిగాం అనిల్, తలారి సుధాకర్, నేదునూరు లక్ష్మణ్, అమ్ముల ఉపేందర్, నాగు అజయ్, జాలిగాం సంపత్, బత్తిని రమేష్, చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, ఆలేటి కిష్టారెడ్డి, బోలుమల్ల ఆంజనేయులు, సామల గిరిధర్, పుల్లూరు నవీన్ చారి, వేముల శ్రీపాల్, తుపాకుల శివాజీ, మంద మధుకర్, మరెళ్ల కరుణాకర్, ఆనంద్, దానవేణి రమేష్, గుంటి బాలయ్య, అట్లా మహేష్, వంగర సంపత్ రెడ్డి, బొమ్మగాని రంజిత్,కత్తెరశ్రీనివాస్,లింగంపల్లి వెంకటేష్, ఎదులాపురం రాజు చారి తిమ్మాపురం శ్రీనివాస్, రమేష్, బింరెడ్డి లక్ష్మారెడ్డి, ఎడమల రాజు రెడ్డి, చిగురు సంజీవరెడ్డి, ఏసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గొర్ల వెంకటస్వామి పెండ్యాల సంపత్ రెడ్డి, మూల రాజిరెడ్డి, మోడీ లక్ష్మణ్, పిల్లి ప్రకాష్, ధ్యగల శేఖర్, బోయిని యాదయ్య జోగు చందు, చంద్రం, బండారు సాయి, చిట్యాల ఐలయ్య, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, ఖమ్మం శ్రీనివాస్, మూల రాజిరెడ్డి, రాగుల మహేష్, బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో సైకిళ్ల పంపిణికి శ్రీకారం

బి జె పీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు.....

**హుస్నాబాద్, జులై 24, ( పీపుల్స్ డైరీ):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా శనివారం రోజున హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సైకిల్ పంపిణీకి సంబంధించి హుస్నాబాద్ మార్కెట్ యార్డు సందర్శించిన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ పేరిట 20 వేల సైకిల్ పంపిణీకి శ్రీకారం చుట్టి కరీంనగర్ అసెంబ్లీ మరియు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరియు హుజురాబాద్ అసెంబ్లీలో పంపిణీ విజయవంతంగా ముగించడం జరిగింది అలాగే ఈ శనివారం రోజున హుస్నాబాద్ అసెంబ్లీకి సంబంధించి హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వేదికగా హుస్నాబాద్ అసెంబ్లీలో సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా గౌరవ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభిస్తారని ప్రవీణ్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఫిలిం సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప, హుస్నాబాద్ మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ రూరల్ మండలం అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు వెల్దండ రాజేంద్రప్రసాద్,హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు తగరం లక్ష్మణ్,రాయికుంట చందు, శ్రీనివాసరెడ్డి,భోగ మహేశ్వర్,భూశంకరాచారి, ఎర్రవల్లి ప్రశాంత్, బైరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండ బిఆర్ఎస్ నాయకులు

**సైదాపూర్ జూలై 24 (పీపుల్స్ డైరీ):** హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మాజీ ఐటీ టెక్నాలజీ మున్సిపాలిటీ శాఖ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (%ఖు=%) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సోమారపు రాజయ్య, ఆధ్వర్యంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, తదితరులు కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి నాయకులు ముత్యాల వీరారెడ్డి, గుర్రం రామస్వామి ఎల్లయ్య సంఘాల తిరుపతి రాజిరెడ్డి, దుంపేట రమణాచారి రాజు శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ శంకర్ నాయక్ రమేష్ నాయక్ కొమురయ్య తాళ్ల పెల్లి వేణుగోపాల్ నాయుడు వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో జన్మదిన వేడుకలు పాల్గొన్నారు

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శుక్రవారం, 25 జూలై 2025
సంపుటి : 15, సంచిక : 78


## ఎఫ్‌పివో స్కీమ్ రైతులకు ఉపయోగం



**శాయంపేట, జూలై 24,(పీపుల్స్ డైరీ):** మండలంలోని మైలారం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ ,వైస్ చైర్మన్ కుసుమ శరత్ బాబు, దూదిపాల తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో భారీగా రైతులు శాయంపేట ప్రాథమిక వ్యవసాయసహకార సంఘంలో ఎఫ్‌పివో (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్కీమ్)లో భాగంగా ప్రతిరైతు 1000 రూపాయలు చెల్లించి రసీదు పొంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా చేరారు. రైతులు సహకార సంఘ అభివృద్ధికి పాటు పడతామని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కుసుమ శరత్ బాబు మాట్లాడుతూ మండలంలోని రైతులు ఈఎఫ్‌పివోస్కీమ్‌లో చేరడానికిఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. ప్రతిరైతు ఈస్కీమును ఉపయోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాసవి క్లబ్ పుస్తకాల పంపిణీ



**వరంగల్ జూలై 24,(పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లాలోని జిల్లాపరిషత్ హైస్కూల్ గాడేపల్లి పాఠశాలలో గురువారం రోజున వాసవి క్లబ్ ఫోర్ట్ వరంగల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌బుక్స్,నోట్ బుక్స్ సైన్స్ మెటీరియల్ ను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న సభాధ్యక్షత వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టు సాధించుటకు గ్రామర్ నేర్చుకోవాలని అందుకు ఈపుస్తకాలు చక్కగాఉపయోగపడుతాయని తెలిపారు. వాసవి క్లబ్ ఫోర్ట్ వరంగల్ అధ్యక్షుడు హరినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆసక్తితో చదువుకొని ఉన్నత లక్ష్యాలు పొందాలని తెలిపారు, కార్యక్రమములో క్లబ్ సెక్రటరీ నాగేంద్రబాబు ,కోశాధికారి రవికుమార్,పి ఆర్ఓ హేమంత్ కుమార్ ,సభ్యులు అశోక్ ,మూర్తి లు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,పావిరెడ్డి ,కృష్ణవేణి ,సంధ్యారాణి ,వినోద,చిగిరికుమారస్వామి,సరళ,కవిత గ్రామస్తులు పాల్గొని విజయవంతము చేశారు .

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

వృద్ధాశ్రమంలో నిర్వహించిన మండల పార్టీ నాయకులు



**మంగపేట జూలై24(పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ నాయకులు స్థానిక వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పండ్లుపంపిణీ చేసి అన్నదాన నిర్వహించారు పార్టీ నాయకునికి (కేటీఆర్) జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ఆనందం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మినారాయణ,సొసైటీ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కులలక్ష్మి, జిల్లామహిళా నాయకురాలు,కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రి శ్యాంబాబు,కూర్బన్‌ఆలీ, చిలకమర్రి రాజేందర్, నూతిలకంటి ముకుందం,అయూబ్,గాదె శ్రీనివాస్ చారి,యాదల్ల రాజయ్య, భుట్టో, తిరుపతి, దంతనపల్లి నరేందర్, గ్రామకమిటీ అధ్యక్షులు,నూనెలింగయ్య,ఉడుగుల శ్రీనివాస్ యాదవ్,మునిగాల సాంబులు,యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, యూత్ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్,పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, గౌని రమేష్, సంకోజు ప్రశాంత్, కర్రి శ్రీను,కొమరం సందీప్ )ఇందారాపు రమేష్,బడిశానవీన్,జాడి రవి, ఈశ్వర్ చందు,మహేష్ ,సాంబయ్య, మునిగాలా మహేష్ ,అజ్జు, సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి,బీసా సాంబయ్య, మునిగేలా నరేష్, కుమార్ స్వామి,నవీన్, పాల్గొన్నారు,

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**వీణవంక జులై 24( పీపుల్స్ డైరీ)** వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ మరియు వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై ఆవుల తిరుపతి కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అంతేకాకుండా ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 40 మంది విద్యార్థులకు పోలీసు తరుపున గొడుగులను అందజేశారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాలు మరియు ముఖ్యమైన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన (10) సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్ లో పోలీసు కమీషనర్ ప్రారంభించారు.వాటి ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎస్సై ఆవుల తిరుపతిని అభినందించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్,హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై ఆవుల తిరుపతి మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె.లక్ష్మీనారాయణ, ఎస్సై తిరుపతి లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధం కావాలి

సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శిజాన్ వెస్లీ పిలుపు







**గోవిందరావుపేట, జూలై 24(పీపుల్స్ డైరీ):** ప్రతి ఒక్కరు ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకుసిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు, ప్రథమంగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరవనేని రామదాసు, వెంకటసుబ్బమ్మల 5వవర్ధంతి సభకు ముందుగా సిపిఎం జెండాను సీనియర్ కమ్యూనిస్టుపార్టీ నాయుడు గుండు సత్యనారాయణ ఆవిష్కరించడం జరిగింది.అనంతరం గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం కమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఎం కార్యకర్తల జాతీయ రహదారిపై భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ రామదాసు స్వాతంత్ర పోరాటంలో, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి జైలు జీవితం గడిపారని కృష్ణాజిల్లాలో గన్నవరం తాలూకాలో కమ్యూనిస్టు పార్టీలో చేరి సుందరయ్య కలిసి సిపిఎం పార్టీలో పని చేశారని అన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా గోవిందరావుపేట చేరుకొనిసిపి ఏం ఉద్యమాలను బలోపేతం చేస్తూ రైతు పోరాటాలు రైతు పండించిన పంటకు గిట్టు బాటు ధరలపై పోరాటాలు నిర్వహించాడని కొనియాడారు,రామదాసు స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని హిందూమతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా లౌకికవాదం ,ప్రజాస్వామ్యం కాపాడాలని అందుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, మోదీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకువ్యతిరేకంగా కార్పొరేట్‌శక్తులకు అనుకూలంగా చట్టాలను ప్రవేశ పెడుతూ పెట్టుబడిదారుల దగ్గర 50శాతం సంపద పోగు పడిందని 50 శాతంప్రజల యొక్క ఆదాయము మూడు శాతం ఉ%శీ%దని దేశంలో బిజెపి గతంలో పరిపాలించిన కాంగ్రెస్ పార్టీపేద ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అవిమర్శించారు. దేశంలో నేడు విద్యా, వైద్యం,ప్రజలకు అందుబాటు లేకుండా కొనుగోలు చేసే విధంగా విధంగా ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ దేశాలలో ప్రజలందరికీ విద్యా వైద్య ఉచితంగా ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలుఇచ్చి ఏ ఒక్కహామీ కూడా నెరవేర్చలేదని మహిళలకు 2500 ఇస్తామని, వ్యవసాయ కార్మికులకు 12 వేలుఇస్తామని ,రైతుల రుణమాఫీ రైతులందరికీ వర్తించలేదని తెలియజేశారు, ఎన్నికల ముందుఅనేక హామీల వర్షం కురిపించి ఆచరణలో అమలు చేయడం దురదృష్ట కరమన్నారుసిపిఎం పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలు తీసుకొని ఆగస్టు,సెప్టెంబర్ లో పనిచేయాలని సూచించారు, జిల్లా విస్తృతస్థాయి సమావేశం రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలల్లో సిపిఎంపార్టీ బలంగా ఉన్నచోట పోటీ చేయాలని ములుగు జిల్లాలో నాలుగు జెడ్పిటిసిలు గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి జడ్పిటిసిలు 30 ఎంపీటీసీలు పోటీ చేస్తుందని అ న్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ సిపిఎంపార్టీ ప్రజలు ఆదరించాలని కోరారు,అనేక పోరాట నిర్వహించిన ములుగు జిల్లాలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జాన్ వెస్లీ కోరారు,విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, డిజి నర్సింగ్‌రావు, జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ,పొదిళ్ల చిట్టిబాబు ,ఎండి దావూద్, కొప్పుల రఘుపతి , జ్ఞానం వాసు ,జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, సోమ మల్లారెడ్డి, కుమ్మరి శ్రీను, గొందిరాజేష్,దుగ్గి చిరంజీవి, జజ్జరి దామోదర్,బచ్చల కృష్ణ బాబు ,కట్ల నర్సింహ చారి, గుండురామస్వామి పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



**కేసముద్రం జూలై 24(పీపుల్స్ డైరి) :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల లక్ష్మిసాయి గార్డెన్‌లో బిజెపి మండలఅధ్యక్షుడు ఉప్పునూతలరమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా అధ్యక్షో పన్యాసంలో ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు బీజేపీని పట్ల సానుకులంగా ఉన్నారని, ప్రస్తుతం గ్రామలలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, అదే విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకుని పోవాలని ,ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీజేపీ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బలమైన శక్తిగా అవతరించిందని ఉందని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అన్ని స్థాయిల నేతలు కృషి చేయాలని ఆయన సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామగ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాల న్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకార మైందని ప్రజలకు తెలియజేయా లన్నారు. కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి సరిపోలిక గ్రాంట్లు లేకపోవడం వల్ల తెలంగాణ అంతటా అనేకపనులు నిలిచిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన విధంగా ఎన్నికలు సకాలంలో జరిగినప్పుడే నిధులు అందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల బలం ఉన్న పార్టీబీజేపీ ,కార్యకర్తల కష్టం ఎప్పుడూ మరచిపోదన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమి చ్చారు. ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించా లని ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశంచేశారు. అధిక సంఖ్యలో మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు గెలుచు కునేలా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు స్థానికసంస్థల ఎన్నికల్లోగెలిచిప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వచ్చిందని అన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్ కొండపల్లి మహేందర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, కార్యక్రమంలో బీజేపీ, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్,గాంతి వెంకట్ రెడ్డి ,బూత్ అధ్యక్షులు శక్తికేంద్రఇంచార్జ్‌చెల్లగోల వెంకన్న, సింగంశెట్టి మధు, మల్యాల రాములు, బానోత్ సంపత్, జాటోత్‌రమేష్, కొంగరి రవీందర్ రెడ్డి, శ్రీనివాస చారి,బచ్చు లక్ష్మీ నారాయణ, జాటోత్ గణేష్ సురేష్,గోపాల్‌రెడ్డి,పూర్ణ కంటి భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను వేధించిన వారిని వదిలిపెట్టం

**బీసీ బిల్లుపై నోరుమెదపని కౌశిక్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికల్లో రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుంది.ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్**




**జమ్మికుంట జులై 24(పీపుల్స్ డైరీ) :** పీసీసీ ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డి స్వయంగా నియోజక వర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్‌లో ప్రజలకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చునని ఎద్దేవచేశారు.ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బీసీలకు రావలసిన 42శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బీసీలు రాళ్లతోకొట్టి తరిమేసేపరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీయె గెలుస్తుందని ,పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతికాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదేఅని అన్నారు. అధిష్టానంఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని, చెప్పారు.

**ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా ....**

చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ,ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం, పొనగంటిమల్లయ్య,ఎగ్గని శ్రీనివాస్,ఎర్రబెల్లిరాజేశ్వరరావు,వోల్లాల శ్రీనివాస్,పొనగంటి రవి,కృష్ణమోహన్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై 24(పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 48 వ జన్మదిన వేడుకలను గురువారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణకు భవిష్యత్తు ఆశా కిరణం,గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఐటీ శాఖ మంత్రిగా తెలంగాణ కీర్తిని విశ్వవ్యాప్తం చేశారన్నారు.కేటీఆర్ భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల జాయింట్ సెక్రటరీ కండె సుధాకర్,బిఆర్ఎస్ వంగర గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుక రాములు, మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**సైదాపూర్ జిల్లా 24 ( పీపుల్స్ డైరీ)** సైదాపూర్ మండలం కొత్త బస్టాండ్ ఆవరణలో బిజెపి సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సైదాపూర్ మండల ఓబీసీ మండల అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జేఎస్ఆర్ చేసిన సేవలు కొనియాడుతూ. సౌకర్యార్థం తాగునీరు రానున్న కాలంలో పదికాలాలపాటు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని పేద ప్రజలకు చేసేందుకు స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్ని బలపరచాలని వారు ఆకాంక్షించారు అనంతరం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ బిజెపి వేణు శ్రీనివాస్ తిరుపతి రాజు చంద్రమౌళి అభిమానులు కార్యకర్తలు అనుబంధ నాయకులు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట జూలై 24 (పీపుల్స్‌డైరీ) :** పట్టణం లోని గాంధీ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన వేడుకలనుతాజామాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి ఆవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఆయన గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా పనిచేసి ఇంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ రాణి అలాంటి గొప్ప నాయకుడికి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ వరంగల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

రాయపర్తి జులై 24 (పీపుల్స్ డైరీ) భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా రెండవ మహాసభలు జూలై 30 31 తేదీల్లో వరంగల్ నగరంలో జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్ని వర్గాల ప్రజలను జయప్రదం చేయాలని కోరారు గురువారం రాయపర్తి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ రాయపర్తి మండలం నాల్గవ మహాసభ బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా మేకల రవి హాజరై మండల మహాసభను ప్రారంభిస్తూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకారు సైన్యాలను ఎదుర్కొని , నిజాం ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత సిపిఐ పార్టీ సొంతమని గత 100 సంవత్సరాలనుండి సిపిఐ పార్టీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనేక సమరశీల పోరాటాలను నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు ప్రస్తుతం దేశంలో ప్రజలు అనేక రకాల కొత్త కొత్త సమస్యలను ఎదుర్కొంటున్నారని మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమై ధనిక వర్గాల కోసం కార్పొరేటు వ్యక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు ఇప్పటికైనా పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేదంటే మోడీని గద్దే దింపే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.కె బాష్మియా పనాస ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలంధర్ జిల్లా సమితి సభ్యులు ఎండి అక్బర్, గాజు యాకయ్య మండల నాయకులు నరసయ్య, నంధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హొమం,లక్ష బిల్వార్చన

భీమదేవరపల్లి జూన్ 24( పీపుల్స్ డైరీ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా చండీ హొమం,లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు,భక్తులు,గ్రామ పెద్దలు,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**:ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**

ఏటూరు నాగారం జూలై 24 (పీపుల్స్ డైరీ) రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం కార్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన చేసిన మంచి పనులు ప్రజలకు వివరించి ప్రతి కార్యకర్త కలసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా అప్పుడు టిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు ఎలాంటి అభివృద్ధి పనులు గ్రామాలలో చేయలేదని, చేసింది ఏదైనా ఉంటే అది కేంద్ర నిధులతోనని, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డు, హరితహారం, వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు అన్నీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే చేశారని అది కూడా నాసిరకంగా చేసి కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు బాగుపడ్డారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాయ మాటలు ప్రజలు నమ్మేలా లేరని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జినుకుల కృష్ణకర్రావు, జిల్లా నాయకులు సాంబశివరావు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండిపెల్లి సత్యం, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, మండల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు కందడి ఎలంధర్ రెడ్డి, కర్ణ సంపత్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి, మహిళా మండల అధ్యక్షురాలు పలక గంగ, మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు, దుర్గం దుర్గారావు, యానాల చంద్రారెడ్డి, మహిళా నాయకురాలు బాసాని సుగుణ, ఆత్కూరి ప్రేమలత, కంకణాల నిర్మల, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య, శక్తి కేంద్రాల ఇన్చార్జి నరాల రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను, ఓబిసి మండల అధ్యక్షులు కందకట్ల రమేష్, బొల్లె శ్రీను, ప్రధాన కార్యదర్శి లొట్ట పిట్టల అజిత్, సీనియర్ నాయకులు ఈర్సవడ్ల జగన్, ఎట్టి లక్ష్మయ్య, బూత్ అధ్యక్షులు చేన్న ప్రశాంత్, ఎర్రల శ్రీకాంత్, లక్ష్మణ్ హరిబాబు, పళ్ళ మహేష్, రంజిత్, విజయ్ నరసయ్య, పి సమ్మయ్య, వి రంజిత్, ఏ నాగరాజు, నరేష్, సిహెచ్ రమేష్, జనగాం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఏటూరు నాగారం జూలై 24 (పీపుల్స్ డైరీ) మండలంలో ని చిన్నబోయినపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గురువారం అకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఎరువుల బస్తాలను, విక్రయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదే విధంగా రికార్డులను పరిశీలించి యూరియా ఇతర ఎరువుల లభ్యత గురించి ఏఓ వేణు గోపాలును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఏఈఓ రాజు ఏఈఓ బి రాజు, పి ఎ సి ఎస్ సి ఈ ఓ అల్లి గౌరి, పిఎసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ఎం ఎస్ పి సి నాయకులు పొడేం సమ్మయ్య**

ఏటూరు నాగారం జూలై 24 (పీపుల్స్ డైరీ) ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిక్షరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుడు పోడం సమ్మయ్య, పల్లె నాగరాజులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం చేపట్టిన మూడు దశల ఉద్యమంలో భాగంగా కన్నాయిగూడెం తాసిల్దార్ సర్వర్ కు వినతి పత్రం అందజేశారు. 19 నెలలు గడిచిన బదిలీలు, ప్రమోషన్లు పూర్తికాక పోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల చివరిలో షెడ్యూల్ విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల పెన్షనర్ల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, అర్హత కలిగిన ఎస్జీటీలకు హెచ్ఎం ప్రమోషన్ కల్పించాలని కోరారు. అలాగే గురుకులాల టైం టేబుల్ సవరణ, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగ పాపయ్య వి శ్యాంసుందర్ బి కోటి పి శివరామకృష్ణ ఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరలో కొండాయి బిడ్జి పనులు పూర్తి చేస్తాం

### మండల కాంగ్రెస్ నాయకులు

ఏటూరు నాగారం జూలై 24 (పీపుల్స్ డైరీ) వీలైనంత త్వరలో కొండా విడిచి పూర్తి చేస్తామని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బోట్ సహాయం తో వాగు దాటి కొండాయి బ్రిడ్జి ని సందర్శించి, బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలన చేశారు.కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో మాట్లాడుతూ సీతక్క ఎన్ డి ఆర్ ఎఫ్ బోట్ ద్వారా రెవిన్యూ అధికారులతో మాట్లాడి మోర్టర్ పడవ ఏర్పాటు చేయనున్నారు.కొండాయి, మల్యాల, దొడ్ల, దొడ్ల–కొత్తూరు గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణ రహదారి భవిష్యత్తు తో మైలురాయి గా మారేలాగా మంత్రి సీతక్క బ్రిడ్జి నిర్మాణం చేపట్టానున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాయి బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ సర్వం సిద్ధం చేసినట్లు వర్షంలో సైతం ఆగని నిర్మాణ పనులు ప్రమాదం ఏదైనా, ప్రయాణం ఏదైనా ప్రజల మధ్యలో, ప్రజలకు ఎల్లపుడు అండగా ఉండేది కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వమేనాని పేర్కొన్నారు.కొండాయి బ్రిడ్జి విషయం లో ఫేక్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలను చేస్తూ విషం కక్కుతున్నారనీ, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దు, ఒంటరిగా ప్రయాణం చేయవద్దని, ఏదైనా సమస్య ఉంటే ఫోన్ ద్వారా సమాచారం తెలపాలని అన్నారు. మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మరియు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రం లోని కొండాయి బ్రిడ్జి ని సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలన చేసిన మండల కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ... ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొండాయి బ్రిడ్జి గతంలో మంత్రి సీతక్క 11 కోట్లు మంజూరు చేపట్టడం జరిగింది. అదే తరుణంలో 11 కోట్ల రూపాయల నిధులు సరిపోవు అని ఎస్టిమేషన్ వేసిన అధికారులు. నిధులు పెంచుతూ 16 కోట్లకు మంత్రి సీతక్క నిధులు కేటాయించడం జరిగింది. ఇట్టి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి, వాతావరణ మార్పు వలన కొన్ని రోజుల వరకు పనులు నిలుస్తాయని అనంతరం వేగవంతంగా పనులు జరుగుతాయని, ప్రజలు ఎవరు అధైర్య పడవద్దు, బిఆర్ఎస్ పార్టీ కొండాయి బ్రిడ్జి నిర్మాణ విషయంలో నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారు, మంత్రి సీతక్క పై బురద జల్లాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తున్నారు. సీతక్క అండగా ఉండగా ఎవరికి భయం లేదని, అతి త్వరలో కొండాయి బ్రిడ్జి నిర్మాణం చేపట్టుకొని ప్రయాణం చేపడుతామని ప్రజలకు ధైర్యం చెప్పడం జరిగింది. బిఆర్ఎస్ ఫేక్ మీడియాను స్థానికంగా ఉన్న గ్రామ ప్రజలు తిప్పి కొట్టి వ్యతిరేకించాలని ప్రజలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, ఫోన్ ద్వారా సంభాషణ చేపట్టాలని నిత్యం అందుబాటులో ఉంటామని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహ రావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ చేల వినయ్,మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి,కుక్కల రాములు, కొండాయి మహేష్,తిప్పనపల్లి రవీందర్, కోకిల రాజు, సుదర్శన్,పరికి ప్రసాద్,అనిల్, ఆలం నాగార్జున్, కమలక్క,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

పీపుల్స్‌డైరీ, హైదరాబాద్ : వానాకాలం వచ్చిందంటే చాలు.. ఆస్పత్రులు, క్లినిక్‌లు రద్దీతో నిండిపోయి ఉంటాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రకరకాల వ్యాధులతో ఆస్పత్రి బెడ్ ఎక్కుతారు. చిన్న జ్వరమే కదా అని చికిత్స తీసుకోకుండా నిర్లక్షం చేస్తే.. అది ప్రాణాంతకంగా మారే ప్రమాదం కూడా ఉంటుంది. వర్షాలు పడగానే ఇంటి ముందు నిలిచే నీరు.. అక్కడ పెరిగే దోమలే వీటికి ప్రధాన కారణం. అధికారులు నామమాత్రంగా తీసుకునే చర్యల కారణంగా.. ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారు. మరి వానాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటీ? రోగాల బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకునేదెలా అనేది ఈ స్టోరీలో చూద్దాం..

'వానొచ్చేనంటే వరదొస్తది.. వయసొచ్చేనంటే వలపొస్తది' అనే సినిమా పాట ఎంత పాపులరో.. 'వానొచ్చేనంటే వ్యాధులొస్తాయి.. వైరల్ ఫీవర్లు వస్తాయి' అనేది అంత రియాలిటీ. వానాకాలం వచ్చిందంటే చాలు.. రకరకాల ఇన్ఫెక్షన్లు, జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు పీడిస్తుంటాయి. దోమలు విజృంభించడమే అందుక్కారణం. అందుకే, వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు విపరీతంగా వ్యాపిస్తూ ఉంటాయి. నీరు నిలవడంతో అందులో దోమలు తిష్టవేస్తాయి. అవి భయానక వ్యాధులు ప్రబలేందుకు కారణం అవుతాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో.. హైదరాబాద్ నగరానికి మళ్లీ జ్వరమొచ్చింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వైరల్ జ్వరాల కేసులు పెరుగుతున్నాయి. ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపలు అధికారులు అప్రమత్తమయ్యారు. అయినప్పటికీ ఆ చర్యలు సరిపోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందే దేశంలోకి ప్రవేశించాయి. అయితే, తెలంగాణలో మాత్రం జూన్ నెలలో ఆశించినంత వర్షం కురవలేదు. కానీ, జూలై రెండో వారం నుంచి.. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. గత కొన్ని రోజులుగా భారీ వానలు పడుతున్నాయి. భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం.. స్తంభించిపోతోంది. క్యుములోనింబస్ మేఘాల కారణంగా కొన్ని గంటల్లోనే కుండపోత వర్షం కురవడంతో.. రోడ్లను వరద నీరు ముంచెత్తుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూలిగేనక్క మీద తాటిపండు పడ్డట్లు ఇదే సమయంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.

**పెరుగుతున్న సీజనల్ వ్యాధులివే..**

వర్షాలు పడుతుండటంతో నగరంలోని ఆస్పత్రులు వైరల్ ఫీవర్ల బాధితులతో కిక్కిరిపోయాయి. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్ ఆస్పత్రుల్లో పెద్ద సంఖ్యలో బాధితులు వచ్చి చేరుతున్నారు. ప్రభుత్వాస్పత్రులు మాత్రమే కాకుండా.. ప్రైవేట్ హాస్పిటల్‌లోనూ కేసుల సంఖ్య భారీగా పెరిగింది. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికున్ గున్యా లాంటి విష జ్వరాలతో జనం అల్లాడుతున్నారు. గత సంవత్సరంతో పోల్చితే ఈసారి తక్కువ కేసులే నమోదయ్యాయని ఆరోగ్యశాఖ గణాంకాలు చెబుతున్నప్పటికీ.. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయి. వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం మారడంతో వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వైద్యులు తెలిపారు. సెప్టెంబరు నెలాఖరు వరకు ఈ సీజనల్ వ్యాధులు కొనసాగే ముప్పు ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి జూలై 15 వరకు ఒక్క హైదరాబాద్ నగరంలోనే 63,194 మంది వైరల్ జ్వరాల బారినపడ్డారు. వీరిలో 5798 మంది డయేరియా, 11,055 మంది శ్వాసకోశ వ్యాధులు, 355 మంది డెంగ్యూ, ఆరుగురు మలేరియా, 65 మంది చికున్ గున్యా, 684 మంది టైఫాయిడ్ వ్యాధుల బారినపడ్డారు.

# ఏఐతో ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు



## ఖమ్మం నగరంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు

## ఎన్ఎస్పి కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా

**ఖమ్మం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఏఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్థం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్ధతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపోందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఉన్న స్థితిగతుల ఆధారంగా కంప్యూటర్ లో బోధన జరుగుతుందని, పిల్లలకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం ఏఐ బోధనతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. తెలుగు, ఆంగ్లం, బేసిక్ మ్యాథ్స్ ను ఏఐ ద్వారా విద్యార్థులు క్రమ పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల చదువుతున్నారని తెలుసుకున్న విద్యా శాఖ కార్యదర్శి పాఠశాల సిబ్బందిని అభినందించారు. మన పాఠశాలకు వచ్చిన పిల్లలు వేరే పాఠశాలకు వెళ్లకుండా చూసుకోవాలని, 5వ తరగతి తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వైపు వెళ్లేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభించామని 1 నుంచి 5వ తరగతి వరకు ఎఐ బోధించే పాఠాలను ఒక యాప్ కు అనుసంధానించి ప్రతి విద్యార్థి పురోగతి ఏ విధంగా ఉంటుందో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ హెచ్.హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి-జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రీ వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

### లైబ్రరీలో పుస్తక పఠనం అలవాటు చేయాలి

**కారేపల్లి, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** మోడల్ స్కూల్స్‌లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి గురువారం సింగరేణి మండలం, కారేపల్లి మోడల్ స్కూల్, హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ... మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటూరాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. పీఎం శ్రీ మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ, బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని, పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు. గ్రంథాలయంలో స్టూడెం ట్ రికార్డు పక్కాగా మెయింటైన్ చేయాలని,



లైబ్రరీ నుంచి పుస్తకాలు తీసుకొని చదివి రిటర్న్ చేసే పద్ధతి పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు. మోడల్ స్కూల్స్ కంప్యూటర్ ల్యాబ్ లోనీ పిల్లలతో విద్యా శాఖ కార్యదర్శి ఇంటూరాక్ట్ అయ్యారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి.సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ హెచ్.హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి- జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓ జయరాజ్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ. రవీందర్, ప్రిన్సిపాల్ ప్రేమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు పటాన్‌చేరుకు కేటీఆర్ రాక

**సంగారెడ్డి, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** పటాన్ చేరు మండలంలోని ఇంద్రేశం గ్రామానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారు. ఇంద్రేశంలోని నల్లబాలు అనే సోషల్ వారియర్ను కేటీఆర్ పరామర్శించనున్నారు.ఇటీవల సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ పోస్ట్ చేయడంతో పోలీసులు అరెస్ట్ చేసి విడుదల చేశారు.అందుకు గాను కేటీఆర్ గురువారం మధ్యాహ్నం 12గంటలకు ఇంద్రేశానికి వెళ్లి నల్లబాలును పరామర్శించనున్నారు.

### కీలక సమావేశానికి ఎంపీ హాజరు



**ఖమ్మం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో చేపట్టిన కుల గణన సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో గురువారం జరిగిన కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. తెలంగాణలో శాస్త్రీయబద్ధంగా జరిగిన కులగణన సర్వే, కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, బిల్లుల గురించి వివరించారు. సమావేశంలో పలువురు ఎంపీలు, నేతలు పాల్గొన్నారు.

### సైబర్ నేరస్థుడి అరెస్టు



**ఖమ్మం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** హ్యూమన్ ట్రాఫికింగ్, మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మం కి చెందిన రిటైర్డ్ టీచర్ ని, బెదిరించి సుమారు 26 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు లక్కిరెడ్డిపల్లి గ్రామం, అన్నమయ్య (కడప) జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ టీచర్‌కి ఫోన్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్, మనీ లాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలు దఫాలుగా సుమారు 26 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ.20 లక్షలు అకౌంట్‌కి వెళ్ళిన దామ విజయ్ కుమార్(22)అను వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ లోని, అన్నమయ్య జిల్లాలోని, లక్కిరెడ్డిపల్లిలో అరెస్టు చేసి సైబర్ క్రైం కోర్టులో హాజరుపరచి, రిమాండ్‌కి తరలించారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**మాసాయిపేట మెదక్ జులై 24(పీపుల్స్ డైరీ) :** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాసాయిపేట మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాసాయిపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్, మాజీ అధ్యక్షులు మధు సూదన్ జిల్లా నాయకులు నరేందర్ రావు, ధర్మపురి, రాజేశ్వరరావు ,అక్బర్ పాషా, మండల కార్యదర్శి రాజమణి, వాణి,హిమజ కళ్యాణి ,ప్రియాంక పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చేరు, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మిక రంగానికి అండగా నిలుస్తూ వారి కష్టనష్టాల్లో ముందుంటున్నారు.తాజాగా..బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా.. నామమాత్రపు నష్టపరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు.అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి



నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ నిమిషాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ పట్ల అధికారుల్లో పూర్తి అవగాహన ఉండాలి



**మెదక్, జులై 24 (పీపుల్స్ డైరీ) :** సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు కలెక్టర్ గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం. ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి, వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు. సమాచార హక్కు చట్టం చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని "దరఖాస్తు దారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత" అని అన్నారు. నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలో జవాబు దారీ తనంతో వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఆర్టీఐ పెండింగ్ దరఖాస్తులపై వేగవం తంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి, పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

### పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష... జరిమాన

**ఖమ్మం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2023 ఆగస్టు 15 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన కూసుమంచి మండలం, ధర్మతండా గ్రామానికి చెందిన నిందితుడు బానోతు రాములు (50) తన మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడి నట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కూసుమంచి పోలీస్ స్టేషన్ లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధా రాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇర్షాద్ వాదిం చారు. విచారణ అధికారులు అప్పటి ఏసీపీ భస్వారెడ్డి, ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హెూంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూలై 24 (పీపుల్స్ డైరీ) :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పెద్దోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్ధంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు





19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. పేద ప్రజల చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, త్వరలో రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు. 1, 59, 60 డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు, ఇండ్లు ఈ విడతలో రాని వారు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, మొదటి విడతలో రాని వారికి, తదుపరి విడతల్లో వస్తాయని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com